పెన్ పవర్
తెలంగాణ రౌండప్




# ప్రభుత్వ భూమికి 'బిల్డింగ్ పర్మిట్'..

- సర్వే నెంబర్ 329లో నిర్మాణం.. 309-313, 316 పేరుతో అనుమతి..!
- సర్కార్ భూమిగా నిర్ధారించిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ..

- కబ్జాదారుడు తాజా మాజీ ప్రజాప్రతినిధి అయితే సహకరిస్తారా..? అన్న ప్రశ్నలు..
- ఒక కామన్ మెన్ ఫిర్యాదుతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం..
- రెవెన్యూ నోటీసుల తర్వాతే మేల్కొన్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్..
- నేటికీ తప్పుడు పర్మిషన్‌లు రద్దు చేయని మున్సిపల్ అధికార యంత్రాంగం..
- 238 గజాల ప్రభుత్వ భూమి స్వాధీనానికి తహసీల్దార్ స్పీకింగ్ ఆర్డర్స్..




గాజులరామారం సర్వే నెంబర్ 329 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం..

- జనవరి 30న 309--313, 316 సర్వే నెబర్లను చూపిస్తూ బిల్డింగ్ పర్మిట్..
- స్టిల్ట్+3 అంతస్తుల నిర్మాణానికి అనుమతి.. అందులోనూ కక్కుర్తి అదనపు అంతస్తులు..
- నిర్మాణం మాత్రం సర్వే నంబర్ 329లో..! రెవెన్యూ అధికారుల పరిశీలనలో స్పష్టత..
- సంబంధిత ప్రాంతం ప్రభుత్వ భూమిగా గుర్తించిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ..
- పర్మిట్‌లోనే ప్రభుత్వ భూమిపై సిఎంసి నిబంధనలు..!
- ప్రభుత్వ భూమిగా తేలితే అనుమతి రద్దు, నిర్మాణం కూల్చివేతకు అవకాశం షరతులు..
- నిర్మాణం ప్రారంభానికి ముందు అధికారుల స్థల పరిశీలన జరిగిందా అన్నదే ప్రశ్న..!
- జూలై 29న ల్యాండ్ కబ్జా కింద ఇప్పటికే చర్యలు ప్రారంభించిన రెవెన్యూ శాఖ..
- సెప్టెంబర్ 18న తహసీల్దార్ కీలక ఉత్తర్వులు..
- సర్వే నెంబర్ 329లోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని గిర్దావర్‌కు ఆదేశం..
- లేఅవుట్ కాపీ సమర్పించలేదని అధికారిక ఉత్తర్వులో నమోదు..
- 309-313, 316 భూమి పత్రాలతో 329 లో నిర్మాణం ఎలా జరిగిందన్నదే కీలక ప్రశ్న..
- రెవెన్యూ-మున్సిపల్ శాఖలపై ప్రశ్నలు..
- ప్రభుత్వ భూమిని గుర్తించి కాపాడాల్సిన అధికారులు ఎందుకు అడ్డుకోలేకపోయారు.?
- రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నల వెల్లువ..

-4లో







# బౌరంపేట్‌లో కూల్చివేతలు...

# ముడుపుల కోసమేనా..?

- కూల్చిన అక్రమ నిర్మాణంలో దర్జాగా పనులు..!
- ఉత్తుత్తి చర్యలతో లంచావతారుల విధుల నిర్వహణ..?

- డిప్యూటీ కమిషనర్ సమాధానం ఏది..? 'ఏసిపి-టిపిఎస్' విధులే కరప్షనా..?
- అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా ఆరోపణలు..
- టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది..?
- కూల్చివేసిన తర్వాత నిర్మాణంలో పనులు ఎలా కొనసాగుతున్నాయి..?

-5లో

# నేటి నుంచి పట్టభద్రుల ఓటర్ల నమోదు

- ఫారం-18 నింపాలి.. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో సమర్పించాలి
- ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రాజకీయ పార్టీలు



**హైదరాబాద్ పెన్ పవర్:**మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం అధికారులు సోమవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ ఏడాది నవంబరు 1 నాటికి.. డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటర్లుగా నమోదుకు అవకాశం ఉంది. ఇందుకుగాను ఫారం–18 నింపాల్సి ఉంటుంది.

-6లో

## ఏపీ జలదోపిడీకి అడ్డుకట్ట వేయాలి

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘ సమావేశంలో వక్తలు

-6లో

# ప్రభుత్వ భూమికి 'బిల్డింగ్ పర్మిట్'..

**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**
ప్రభుత్వ భూమి పరిరక్షణలో రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమన్వయ లోపం మరోసారి వెలుగులోకి వచ్చింది.. గాజులరామారం గ్రామ శివారు సర్వే నెంబర్ 329 ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టినట్లు తహసీల్దార్ ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి.. అయితే ఇదే నిర్మాణానికి సంబంధించి 309 నుంచి 313, 316 సర్వే నెంబర్లను చూపిస్తూ జీహెచ్ఎంసి నుంచి భవన నిర్మాణ అనుమతి జారీ కావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. రావుల ఉదయశ్రీ తదితరుల పేరుతో ఫైల్ నెంబర్ 038471/GHMC/11064/IABP/C57/2026 కింద 30 జనవరి 2026న జీహెచ్ఎంసి ప్రావిజనల్ బిల్డింగ్ పర్మిట్ జారీ చేసింది. మహదేవపురం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ఫేజ్-3లోని ప్లాట్ నెంబర్ జె-99కు, 236.58 చదరపు మీటర్లు (286 గజాలు) స్థలంలో స్టిల్ట్ పార్కింగ్3 అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు.
పర్మిట్‌లో 309 నుంచి 313, 316 సర్వే నెంబర్లు పేర్కొన్నారు.. నాలుగు నివాస యూనిట్లతో 9 మీటర్ల ఎత్తు భవనానికి అనుమతి ఇచ్చినట్లు అనుమతి పత్రంలో స్పష్టంగా ఉంది..


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

Office of the Tahsildar
Quthbullapur Mandal
Medchal-Malkajgiri District,

No. B/678/2026, Dated:18-09-2026.

(NOTICE U/S 6 OF T.S. LAND ENCROACHMENT ACT III OF 1905)

To,
Smt. Ravula Udaya Sree and others, R/o Shapur Nagar, Quthbullapur Mandal.
(Through the RPAD)

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government and you are hereby required to vacate the land within (7) days from the date of service of this notice. Failing which you will be summarily evicted from the land any crop or other product raised on the land and any building or other constructions erected anything deposited there on will be held to forfeiture.

SCHEDULE

| Sl.No | Village | Sy.No & Sub-Division | Description of land | Entire Extent AC Gts | Occupied Extent AC-GTS | Nature of Encroachment |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Gajularamaram | 329 | Government Land | 255-28 | 283 Sq. Yards | Building |

Take notice also that Girdawar, Gajularamaram Village, Quthbullapur Mandal is hereby authorized to carry out the eviction and to take possession of land retain in proper custody anything on the land which is liable to forfeiture.

Tahsildar, 18/9/26
Quthbullapur Mandal.

Enclosed: Specking orders.

కబ్జాదారునికి తహశీల్దార్ నోటీసు..


OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
BuildNow
PROVISIONAL BUILDING PERMIT ORDER

| | | | |
|---|---|---|---|
| To, Smt RAVULA UDAYASREE AND ANOTHER | File No: | 038471/GHMC/11064/IABP/C57/2026 |
| W/o R. SESHA GIRI | Dated: | 30/01/2026 |
| HOUSE NO. 5-13-232, N.L.B.NAGAR, SHAPUR NAGAR, QUTHBULLAPUR MANDAL, MEDCHAL-MALKAJGIRI DIST. | | |

Dear Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Proposed Construction of Individual Residential Building consisting of Stilt For Parking + 3 Upper Floor, to an extent of 236.58 Sq mt, situated at Plot No: J-99, locality: MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-III, Survey No: 309 TO 313 AND 316, Village Gajularamaram, Gajularamaram Circle 57, Quthbullapur Zone, Quthbullapur Mandal, Medchal - Malkajgiri District - Provisional Building Permission - Instant Approval Issued - Reg.

Ref: 1. Your Application dated: 30/01/2026
2. G.O.Ms.No.168 M.A., dt. 07-04-2012 and its time to time amendments.

Your application for Individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

A. APPLICANT DETAILS

| | |
|---|---|
| Name | Smt RAVULA UDAYASREE AND ANOTHER |
| W/o | R SESHA GIRI |

B. SITE DETAILS

| | |
|---|---|
| Plot No | J-99 |
| Survey No | 309 TO 313 AND 316 |
| Locality | MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-III |
| Street/Road | - |
| Village Name | Gajularamaram |
| Mandal Name | Quthbullapur |
| District Name | Medchal - Malkajgiri |
| Circle Name | Gajularamaram Circle 57 |
| Zone Name | Quthbullapur Zone |

C. DETAILS OF PROVISIONAL PERMISSION SANCTIONED

| | | | | |
|---|---|---|---|---|
| Extent of Plot (Sq mt) | 236.58 | | | |
| Road Affected Area (Sq mt) | 0 | | | |
| Net Plot Area (Sq mt) | 236.58 | | | |
| No. of Rain Water Harvesting Pits | 3 | | | |
| No. of Trees | 10 | | | |
| No. of Floors | Stilt For Parking + 3 Upper Floor | | | |
| Height of the Building (m) | 9.0 | | | |
| Total No. of Dwelling Units | 4 | | | |
| Set backs (m) | Front | Rear | Side I | Side II |
| Set backs (m) | 2.0 | 1.5 | 1.5 | 1.5 |

| Floors | Proposed Use | No. | Area (sq mt) |
|---|---|---|---|
| Stilt | Parking | 1 | 146.89 |
| Ground Floor | - | - | - |
| Upper Floors | Residential | 3 | 440.67 |

D. DETAILS OF PAYMENT

| S.No | Category | Amount(INR) |
|---|---|---|
| 1 | Building Permit Fee | 22034.0 |
| 2 | Compound Wall Charges | 1280.0 |
| 3 | Advertisement & Postage Charges | 100.0 |
| 4 | Development Charges on built up area as per G.O.Ms No.223 MA, Dt:30-08-2016 | 55084.0 |
| 5 | Betterment & External Betterment Charges on built up area | 44067.0 |
| 6 | Open Space Contribution Charges | 441811.0 |
| 7 | Rain Water Harvesting Charges | 3526.0 |

జీహెచ్ఎంసి నుండి జారీచేసిన తప్పుడు పర్మిషన్..




## అధికారుల వైఫల్యంపై ప్రశ్నలు..

**ఈ వ్యవహారంలో ప్రధానంగా పరిశీలించాల్సిన అంశాలు ఇవే:**

- నిర్మాణ స్థలం 329 ప్రభుత్వ భూమిలో ఉంటే 309--313, 316 సర్వే నంబర్ల ఆధారంగా జీహెచ్ఎంసి పర్మిట్ ఎలా జారీ చేసింది..?
- పర్మిట్ జారీకి ముందు స్థలాన్ని అధికారులు భౌతికంగా(సైట్ వెరిఫికేషన్) పరిశీలించారా..?
- జీహెచ్ఎంసి పర్మిట్‌లో పేర్కొన్న పోస్ట్ వెరిఫికేషన్ జరిగిందా..? జరిగితే దాని నివేదిక ఏమిటి..?
- రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా ఉన్న సర్వే నెంబర్ 329 అంశం మున్సిపల్ అధికారుల పరిశీలనలో ఎందుకు బయటపడలేదు..?
- 29 జూలై నాటికే ఆక్రమణ నోటీసు జారీ అయినప్పుడు.. నిర్మాణంపై తక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదు..?
- చివరకు సెప్టెంబర్ 18న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది..?

## ప్రభుత్వ భూమి కబ్జాకు అధికారులే తెరలేపారా..?

గాజులరామారం సర్వే నంబర్ 329 వ్యవహారం ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల తనిఖీ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.. ఒక శాఖ భవన నిర్మాణానికి అనుమతి ఇవ్వగా, మరోవైపు అదే నిర్మాణం ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు రెవెన్యూ శాఖ గుర్తించడం అధికారుల మధ్య సమన్వయ లోపాన్ని స్పష్టంగా చూపుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అయితే అసలు వాస్తవాలు తేలాలంటే జీహెచ్ఎంసి పర్మిట్ జారీ సమయంలో పరిశీలించిన రికార్డులు, స్థల పరిశీలన నివేదిక, పోస్ట్ వెరిఫికేషన్ వివరాలు, రెవెన్యూ రికార్డులు, సర్వే హద్దులపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికార యంత్రాంగమే.. ఆ భూమిలో నిర్మాణానికి అనుమతి ఇచ్చిందా..? లేక పత్రాల్లో ఒక సర్వే నెంబర్, క్షేత్రస్థాయిలో మరో సర్వే నెంబర్ ఉండటాన్ని అధికారులు గుర్తించలేకపోయారా..? ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖలు రికార్డుల ఆధారంగా సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది..

## రెవెన్యూ అధికారిపై కూడా ఫిర్యాదు..!

ఈ వ్యవహారంలో గజులరామారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ జరపాలని కోరుతూ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌కు ఫిర్యాదు కూడా సమర్పించారు. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విఫలమయ్యారని, ప్రభుత్వ భూమికి నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో ఆరోపించారు. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు, సదరు అధికారిపై శాఖాపరమైన విచారణ జరపాలని ఫిర్యాదు దారు కోరారు..
అదేవిధంగా భవన నిర్మాణ అనుమతి జారీ చేసిన మున్సిపల్ అధికారుల పాత్రపైనా విచారణ జరపాలని మరో ఫిర్యాదులో కోరారు.. ఇవి ఫిర్యాదుదారు చేసిన ఆరోపణలు మాత్రమేనని, వాటిపై అధికారిక విచారణలో తుది నిర్ధారణ రావాల్సి ఉంది..

## జూలైలోనే ఆక్రమణ నోటీసు..! అయినా జాప్యం?

ఇంతకుముందే, 29 జూలై 2026న తెలంగాణ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్--1905లోని సెక్షన్ 7 కింద నోటీసు జారీ అయినట్లు తహసీల్దార్ ఉత్తర్వులో పేర్కొన్నారు.. ఇక్కడే అధికారుల పనితీరుపై కీలక ప్రశ్నలు లేవనెత్తుతోంది.. జనవరిలో భవన నిర్మాణానికి అనుమతి.. జూలైలో ప్రభుత్వ భూమిగా ఆక్రమణపై నోటీసు.. సెప్టెంబర్‌లో అదే భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్న ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.. ఫిర్యాదులు, పత్రికల్లో వెలువడిన కథనాలతో రెవెన్యూ అధికారులు అప్రమత్తం అయ్యారా..? ఒకవేళ పత్రికల్లో రాకపోతే..? ఫిర్యాదులు అందకపోతే..? అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి..

## పర్మిట్‌లోనే కీలక నిబంధనలు..

జీహెచ్ఎంసి (సిఎంసి విలీనానికి ముందే) జారీ చేసిన పర్మిట్‌లోనే స్పష్టమైన నిబంధనలు పేర్కొన్నారు.. సదరు ప్లాట్ ప్రభుత్వ భూమి, మున్సిపల్ భూమి, పార్కు, ఓపెన్ స్పేస్ లేదా ఇతర నిషేధిత భూమిలో ఉన్నట్లుగా తేలితే, సంబంధిత పర్మిట్ తిరస్కరించడం తోపాటు నిర్మాణాన్ని కూల్చివేయవచ్చని స్పష్టంగా పేర్కొంది.. అలాగే తప్పుడు వివరాలు లేదా తప్పుడు స్వీయ ప్రకటన వెలుగులోకి వస్తే పర్మిట్ రద్దు చేయవచ్చని తెలిపింది.. మరో ముఖ్యమైన నిబంధన ప్రకారం పోస్ట్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాతే నిర్మాణాన్ని ప్రారంభించాలని పేర్కొన్నారు..

## లేఅవుట్ కాపీ కూడా సమర్పించలేదన్న ఎమ్మార్వో..

కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ఉత్తర్వుల ప్రకారం, సంబంధిత వ్యక్తులు 309 నుంచి 313, 316 సర్వే నంబర్లలో 286 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు సేల్‌డీడ్ ద్వారా పేర్కొన్నారు. అయితే తమ వాదనకు మద్దతుగా లేఅవుట్ కాపీని సమర్పించలేదని ఉత్తర్వులో పేర్కొన్నారు.
దీంతో సర్వే నెంబర్లను చూపిస్తూ పొందిన పత్రాలు, వాస్తవ నిర్మాణ స్థలం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు తహసీల్దార్ ఉత్తర్వు ద్వారా వెల్లడైంది..

## 286 గజాల ప్రభుత్వ భూమి స్వాధీనానికి ఆదేశం..

ఈ అంశంపై తహసీల్దార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సర్వే నెంబర్ 329లో 238 చదరపు మీటర్లు(286 గజాలు) ప్రభుత్వ భూమిని పంచనామా ద్వారా స్వాధీనం చేసుకుని, నివేదిక సమర్పించాలని మండల గిర్దావర్‌ను తహశీల్దార్ రాజేష్ ఆదేశించారు.అంటే నిర్మాణం ఉన్న స్థలం ప్రభుత్వ భూమిలోకే వచ్చిందనే అంశంపై రెవెన్యూ శాఖ నుంచి చర్యలు ప్రారంభమైనట్టుగా, స్పీకింగ్ ఆర్డర్ పత్రాలు సూచిస్తున్నాయి..


To,
1) The Collector,
Medchal Malkajgiri District.
2) The Revenue Divisional Officer,
Malkajgiri Division,
Medchal Malkajgiri District.
3) The Tahsildar,
Quthbullapur Mandal,
Medchal Malkajgiri District.

21-09-2026.

Sub : - Seeking enquiry upon **Public Servant Mr.Kaleem** who is working as **Revenue Inspector in Gajularamaram Village**, Quthbullapur Mandal, Medchal Malkajgiri District for failing to stop unauthorised and Illegal Building constructed by **Smt, Ravula Udayasree W/o Ravula Seshagiri** and B.Ramakrishna S/o B.Raja Reddy at Govt. Land in Sy.No:-329 of Gajularamaram Village, Quthbullapur Mandal, Medchal Malkajgiri District.

Ref:- 1) Provisional Building Permit in File No:- **038471/GHMC/11064/IABP//C57/2026.**
2) No.B/678/2026, Notice Issued by Tahsildar, Quthbullapur Mandal under Section 7 of A.P. Land Encroachment Act III of 1905. Dt:- 29-07-2026 (Copy Attached).

Respected Sir,

I undersigned submit below few lines for your kind consideration and necessary as per Law.

I Submit that, **Smt, Ravula Udayasree W/o Ravula Seshagiri** and B.Ramakrishna S/o B.Raja Reddy has applied for Building permission at CMC Office by producing **Sale deed No. 28808/2019 executed in Sy.No:- 309 to 313 and 316.** Cyberbad Muinicipal Corporation Officials has issued Provisional Building Permit for constructing **Stilt + 3 Floors** vide File No:- **038471/GHMC/11064/IABP//C57/2026.** After that **Smt, Ravula Udayasree W/o Ravula Seshagiri** and B. Ramakrishna along with third parties had fraudulently executed development agreement for constructing 5 Floors with the same building permit.

While matter stood thus, though obtaining Building permission in **Sy.No:- 309 to 313 and 316,** the building is constructing in Sy.No:-329 of Gajularamaram Village, Quthbullapur Mandal, Medchal Malkajgiri District. The said land in the Sy.No. 329 is Classified as **Govt in Nature** for an Total Extent of Ac. 255-28 gts. It is also bring to notice that **RSR Variation** in the said Sy.No:- 329 is (Excess of Ac. 2.21 gts).

కబ్జాదారులు, సహకరించిన అధికారులపై చర్యలకు ఫిర్యాదు ..


PROCEEDING OF THE TAHSILDAR QUTHBULLAPUR MANDAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT.

Present: B. Rajesh

Proc. No. B/678/2026 Dt:18.09.2026

Sub:- LAND ENCROACHMENT ACT 1905 - Medchal- Malkajigiri District - Quthbullapur Mandal - Gajularamaram Village- Sy. No 329 measuring 283 Sq. Yards - Illegal encroachments - orders U/s 6 of the L. E. Act for eviction of the encroacher -Order- Issued - Regarding.

Ref:- 1. Adverse News in Namaste Telangana and others.
2. Report of the Mandal Girdawar, Dt: 29.07.2026.
3. This office Notice U/s 7 of the L.E.Act, No.B/678/2026 dt.29.07.2026 issued to Smt. Ravula Udaya Sree W/o R. Seshagiri.
4. Reply to notice behalf of Smt. Ravula Udaya Sree dated: 10-11-2022.

*****

ORDER:

That, as per reference 1st cited, where in on adverse news was published in Namaste Telanaga with a caption "Kashayaneta Kabja" regarding land encroachment in Government Land Sy. No. 329/1 and constructing a building at Gajularamaram Village, Quthbullapur Mandal.

Vide Reference 2nd cited, the Mandal Girdawar has reported that on verification it is found that the construction falls Government land in Sy.No.329/1 and requested the builder to provide the documents. As perusal it is found that they have the register document in Sy.No.309, 310, 311, 312, 313 and 316 of Gajularamaram and also GHMC permission with file.no 038471/GHMC /11064 /IABP /C57/2026.

Further it is submitted that in compliance to the above instructions, a notice under section 7 of Telangana Land Encroachment Act, 1905 has been issued to the above said encroacher (Smt. Ravula Udaya Sree W/o R. Seshagiri ).

Further, vide reference 4th cited, an explanation has been submitted by Sri. Rama Krishna Bonagiri S/o B. Raja Reddy Co- Owner of Smt. Ravula Udaya Sree represented by the above said encroachers, stating that they are joint owners and possessors of Plot No. J-99, admeasuring 283.0 Sq. Yds in Sy. No. 309 to 313 & 316, situated at Mahadevpuram Residential project Phase-III of Gajularamaram Village, Medchal- Malkajgiri District. They

Scanned with CamSc

have purchased the plot from Sri. Kongara Jeevan Reddy S/o K. Vittal Reddy in Sy. No. 309 to 313 and 316 to an extent of Ac. 283.0 Sq. Yds through register sale deed Doc. No. 28808/2019 dt: 9.12.2019. where as no layout copy adducing their claim has not been produced.

Therefore it is Construed that the application by showing sale deed document of is in Sy. No. 309 to 313 & 316 has encroached the government land in Sy. No. 329 of Gajularamaram Village, which is classified as "Prabhutwa Boomi" (Government land ).

Therefore, the Mandal Girdawar, Quthbullapur Mandal, hereby directed to take over the possession of Government land under cover of panchanama in the Sy. No. 329 to an extent of Ac. 238.0 Sq. Yds and report compliance.

Tahsildar,
Quthbullapur Mandal.

To
1. Smt. Ravula Udaya Sree W/o R. Seshagiri, R/o Shapur Nagar, Quthbullapur Mandal and Others.
2. The Mandal Girdawar, Quthbullapur Mandal with a direction to take over the possession.

ప్రభుత్వ భూమి స్వాధీన పరచుకొనుటకు తహశీల్దార్ స్పీకింగ్ ఆర్డర్..

## తర్వాత బయటపడిన ప్రభుత్వ భూమి వ్యవహారం..

అయితే 18 సెప్టెంబర్ 2026న కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ జారీ చేసిన ఉత్తర్వులు ఈ వ్యవహారానికి మరో కీలక మలుపును తీసుకొచ్చింది.. మండల గిర్దావర్ పరిశీలనలో నిర్మాణం సర్వే నెంబర్ 329/1 ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు గుర్తించారని తహసీల్దార్ ఉత్తర్వులో పేర్కొన్నారు.. సంబంధిత వ్యక్తులు 309, 310, 311, 312, 313, 316 సర్వే నెంబర్‌లకు సంబంధించిన రిజిస్టర్ సేల్‌డీడ్, జీహెచ్ఎంసి బిల్డింగ్ పర్మిట్ సమర్పించి నప్పటికీ, నిర్మాణం మాత్రం 329 ప్రభుత్వ భూమిలోకి వచ్చినట్లు అధికారికంగా స్పీకింగ్ ఆర్డర్ జారీ చేయడం కీలక ప్రశ్నలు లేవనెత్తుతోంది..








బౌరంపేట్ లో 5 అంతస్తుల అక్రమ నిర్మాణం..

# బౌరంపేట్‌లో కూల్చివేతలు... ముడుపుల కోసమేనా..?

- కూల్చిన అక్రమ నిర్మాణంలో దర్జాగా పనులు..!
- ఉత్తుత్తి చర్యలతో లంచావతారుల విధుల నిర్వహణ..?

- డిప్యూటీ కమిషనర్ సమాధానం ఏది..? 'ఏసిపి-టిపిఎస్' విధులే కరప్షనా..?
- అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా ఆరోపణలు..
- టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది..?
- కూల్చివేసిన తర్వాత నిర్మాణంలో పనులు ఎలా కొనసాగుతున్నాయి..?

- కూల్చిన అక్రమ భవనంలోనే దర్జాగా పనులు కొనసాగటంలో ఆంతర్యం..?లి
- 'ముడుపుల మత్తు'లో టౌన్‌ప్లానింగ్..?కూల్చివేతల తర్వాతే మళ్లీ నిర్మాణం..?
- అక్రమార్కులకు అధికారుల అండదండలేనా..?
- నీతులు వల్లించే టౌన్‌ప్లానింగ్ అధికారులు దీనికి సమాధానం చెప్పాలి..
- 120 గజాల్లో జీ౦5.. అధికారులు ఏం చేస్తున్నారు..? లంచాలతో సరిపెడుతున్నారా..?
- మొక్కుబడి కూల్చివేతలతో చేతులు దులుపుకుని చైన్‌మెన్‌లతో వసూళ్ళా..?
- కూల్చిన భవనంలో పనులు సాగుతుంటే బాధ్యులు ఎవరు..?



గతనెల 27న టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేతల డ్రామా..



మళ్ళీ కట్టుకోమని కరప్షన్ అధికారుల కమామీషు.

**సీఎంసీ బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు.. చర్యలు తీసుకున్న తర్వాత వాటిపై నిరంతర పర్యవేక్షణలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు దుండిగల్ సర్కిల్-59 పరిధిలో సర్వత్రా వినిపిస్తున్నాయి.. కూల్చివేసిన అక్రమ నిర్మాణంలోనే దర్జాగా మళ్లీ పనులు కొనసాగుతున్నా సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటన్న ప్రశ్నలు స్థానికుల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.. అక్రమ నిర్మాణాన్ని గుర్తించి కూల్చివేత చేపట్టిన అధికారులు.. ఆ తర్వాత నిర్మాణదారుడు తిరిగి పనులు ప్రారంభించినా ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. కూల్చివేతకు గురైన భవనాన్ని ఎవరు పర్యవేక్షిస్తున్నారు..? ఫీల్డ్ స్థాయి చైన్‌మెన్‌లు తనిఖీలు నిర్వహిస్తున్నారా..? వసూళ్ళకు పాల్పడుతున్నారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. ఒక నిర్మాణం అక్రమమని గుర్తించి అధికారులు కూల్చివేసిన అదే నిర్మాణంలో పనులు జరగటం సంబంధిత అధికారుల లంచగొండితనాన్ని బట్టబయలు చేస్తోంది..? కానీ దుండిగల్ సర్కిల్ పరిధిలో గతంలో కూల్చివేసినట్లు చెబుతున్న నిర్మాణంలోనే మళ్లీ పనులు కొనసాగటం టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అధికారులు కూల్చివేతకు వచ్చినప్పుడు హడావుడిగా యంత్రాలతో స్లాబ్‌లు తొలగించడం.. అనంతరం అక్కడి పరిస్థితిని పట్టించుకోకపోవడం వల్లే అక్రమ నిర్మాణదారులకు మళ్లీ పనులు చేపట్టే ధైర్యం వస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..



బౌరంపేట్‌లో కూల్చేసిన అక్రమ నిర్మాణంలో దర్జాగా పనులు.. గోడలు పూర్తి..

## అధికారుల ప్రగల్భాలకు.. క్షేత్రస్థాయి పరిస్థితికి సంబంధమేది..?

అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ ప్రకటన కేవలం ఆదేశాలకే పరిమితం అయినట్లు స్పష్టమవుతుంది.. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ అంతస్తులు నిర్మించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరికలు ఉత్తుత్తిదేనని నిరూపణ..? కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కూల్చివేసిన నిర్మాణాల్లోనే మళ్లీ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు రావడం అధికారుల హెచ్చరికలు, వాస్తవ పరిస్థితులకు మధ్య వ్యత్యాసాన్ని చూపుతోందని స్థానికులు అంటున్నారు.

అక్రమ నిర్మాణం ప్రారంభమైనప్పుడు గుర్తించలేని నిఘా వ్యవస్థ.. కూల్చివేసిన తర్వాత తిరిగి జరుగుతున్న పనులను కూడా గుర్తించలేకపోతే ఆ నిఘా బృందాల ప్రయోజనం ఏమిటి..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి..

## ముడుపులే లక్ష్యంగా తూతూ మంత్రపు చర్యలు..

టౌన్‌ప్లానింగ్ విభాగంలోని కొందరు సిబ్బంది అక్రమ నిర్మాణదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి.. అసలు ముడుపులు ముట్టినందుకే అక్రమ నిర్మాణాలపై చర్యలు ఆలస్యమవుతుండటం..? కూల్చివేతలు కూడా కేవలం మొక్కుబడిగా మారుతున్నాయని..! పలువురు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో కూల్చివేసిన నిర్మాణాల్లో తిరిగి పనులు ఎలా కొనసాగుతున్నాయి..? సంబంధిత నిర్మాణాలపై ఎన్ని తనిఖీలు జరిగాయి..? ఎవరు బాధ్యత వహిస్తున్నారు..? అనే అంశాలపై శాఖాపరమైన విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## 120 గజాల్లో జీ౦5 అంతస్తులు.. చర్యలు చేపట్టినా..! దర్జాగా పనులు..

దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలోని బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ సర్వే నెంబర్ 576లో కేవలం 120 గజాల స్థలంలో అనుమతులు లేకుండా జీ౦5 నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు రావడంతో, గతనెల 27వ తేదీన దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్.వెంకట ణికరణ్ ఆదేశాలతో, ఏసిపి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఫొటోషూట్ కూల్చివేతలు చేపట్టారు.. బ్రేకర్లతో స్లాబ్‌ల కాంక్రీట్ తొలగించి, మళ్ళీ కట్టుకోమని పరోక్షంగా సహకరించిన అధికారులు.. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని ప్రగల్భాలు ప్రకటించారు.. అయితే ఇంత భారీ నిర్మాణం జీ౦5 స్థాయికి చేరుకునే వరకు అధికారుల ప్రత్యేక నిఘా బృందాలకు ఎందుకు కనిపించలేదన్నది స్థానికుల ప్రశ్నలు ఉండగా..? ఇపుడు అదే 5 అంతస్తుల ప్రమాదకర అక్రమ నిర్మాణంలో, నిరాటంకంగా పనులు చేపట్టడం అధికారులపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

# ఏపీ జలదోపిడీకి అడ్డుకట్ట వేయాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు జాతీయహోదా కల్పించి.. దీని నిర్మాణం కోసం చేసిన రుణాన్ని కేంద్రం చెల్లించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నేతలు డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను ఆమోదించి ఏపీ జలదోపిడీకి అడ్డుకట్ట వేయాలన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో సాగునీటి ప్రాజెక్టులు, బీసీ హక్కుల సాధనపై చర్చించారు. కార్యక్రమానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జలవనరుల సంఘం మాజీ అధ్యక్షుడు, భారాస నేత వి.ప్రకాశ్, బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, సంఘం నాయకులు నర్సింగ్‌రావు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలతో అడ్డుపడుతోందని ఆరోపించారు. జనగణనలో ఓబీసీ అంశాన్ని చేర్చాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా అమలు చేయాలని, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులను తక్షణమే ఆమోదించాలని సమావేశంలో తీర్మానించారు. దత్తాత్రేయ మాట్లాడుతూ.. జల వివాదాలు, నీటికి సంబంధించిన అంశాలపై రాష్ట్రాలు చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వెనుకబడిన తరగతుల పిల్లలకు అవసరమైన మేర పాఠశాలలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ.. దేశంలోనే కులగణన చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. దేశవ్యాప్తంగా బీసీల కులగణన జరిగేంతవరకు బీసీలకు న్యాయం జరగదని, జనగణనలో ఓబీసీ క్లాజ్ చేర్చేవరకు పోరాడతామన్నారు. జూరాల నుంచి ప్రవహించే 400 టీఎంసీల నీటిలో 11 టీఎంసీలు కూడా ఇక్కడి భూములకు రావని, ఏపీలోని రాయలసీమకు 700 కిలోమీటర్ల వరకు తరలిపోతున్నాయన్నారు. గోదావరిపై బ్యారేజీలు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే అని ప్రకాశ్ పేర్కొన్నారు.

# వెల్పుగొండలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం





**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో వెల్పుగొండలో శ్రీ తుంబురేశ్వర స్వామి ఆలయనికి ప్రత్యేక ప్రాధాన్యత లభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా టేక్మాల్ మండల ఎంపీడీవో ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక గ్రామపంచాయతీ వద్ద గ్రామ మహిళలు మండల వెలుగు సంఘం సభ్యులు మరియు అంగన్వాడి సిబ్బందిచే బతుకమ్మలు బోనాలను శ్రీ తుంబురేశ్వర స్వామి ఆలయం వరకు డప్పు చప్పులతో డీజే పాటలతో పలు నృత్యలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. తుంబురేశ్వర స్వామివారికి ప్రధాన అర్చకులు అరుణ్ శర్మ వేద బ్రాహ్మణ పండితులచే పూలాభిషేకం మహా రుద్రాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో, చిన్నారులు మహిళలు బతుకమ్మ ఆటలు ఆడుతూ కోలాటాలతో నృత్య ప్రదర్శన చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం పలువురు పెద్దలు మాట్లాడుతూ... తుంబురీశ్వర స్వామి ఆలయ కట్టడాన్ని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక విశేషాలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా వెల్పుగొండలో అతి ప్రాచీనమైన కాకతీయుల కాలంనాటి చారిత్రాత్మిక విషయాలను, వారసత్వ ప్రాధాన్యతతో పర్యాటక స్థలంగా ఆకర్షణగా అభివృద్ధి చెందేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. చరిత్ర, వారసత్వం, సంస్కృతిపై పరిశోధన చేస్తూ వాటిని ప్రజలలో చైతన్యం చేస్తున్న మెతుకు సీమ వైభవం నిర్వహకులు బుర్ర సంతోష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ... ఇంతటి ప్రాచీనమైన అతి పురాతనమైన శిల్పకళా సంపద మెదక్ జిల్లాలో మన టేక్మాల్ మండలంలోని వెల్పుగొండ గ్రామంలో ఉండడం విశేషమని ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా చేసేందుకుగాను త్వరలో మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ నిరుడిదాసు, ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, ఎంపిఓ రియాజుద్దీన్, ఐసిడిఎస్ అల్లాదుర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ పద్మలత, ఎల్లుపేట సెక్టార్ సూపర్వైజర్, నిహారిక, ఏపీఎం గోపాల్, ఏపీఓ పౌలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ శర్మ, సభ్యులు గిరిధర్ శర్మ, సంతోష్ కుమార్ శర్మ, అంగన్వాడి సిబ్బంది, వెలుగు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, గ్రామ పెద్దలు, పలు యువజన సంఘాల నాయకులు గ్రామ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వయోధికుల వారోత్సవాలు లక్ష్మీదేవికాల్వలో ఘనంగా నిర్వహణ



**హైదరాబాద్ పెన్ పవర్:** వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అడ్డగూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అడ్డగూడూరు, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లో వయోధికుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల శాఖ అధ్యక్షుడు కానుగుల రాము, కార్యదర్శి బైరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భాగంగా వయోవృద్ధులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న వయోవృద్ధులకు, విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. వయోవృద్ధుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం, వారి పట్ల సమాజంలో గౌరవభావం పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పలువురు వయోవృద్ధులు పాల్గొన్నారు.

## విశ్వనాథపురంలో ఫుడ్ మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** గీసుగొండ మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో ఫుడ్ మార్కెట్ ఏర్పాటు చేయడానికి అనుకూలమైన ప్రాంతాన్ని , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏ. ప్రియాంక అనిల్ కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా ఫుడ్ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, మార్కెటింగ్ వసతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఫుడ్ మార్కెట్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు అందడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం, వ్యాపార కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని అన్నారు.

# విశ్వముఖ విఘ్నేశ్వరుడికి ఘన వీడ్కోలు......



ఉమాదేవి నగర్ రోడ్ నంబర్ 6బీలో అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవం

రూ. 35,001కు ఏకదంతుని లడ్డూ దక్కించుకున్న పేరావేనా సమ్మయ్య యాదవ్

**హైదరాబాద్_పెన్ పవర్:** ఉమాదేవి నగర్ రోడ్ నంబర్ 6బీలో విశ్వముఖ వినాయక మండపం ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. పదమూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలతో ఉత్సవాలు సందడిగా సాగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ఏకదంతుని మొదటి లడ్డూను ఉమాదేవి నగర్‌కు చెందిన పేరావేనా సమ్మయ్య యాదవ్ రూ.35,001కు దక్కించుకున్నారు. రెండో లడ్డూను కూరపాటి కరుణాకర్ రాజు రూ.23,001కు, మూడో లడ్డూను చెన్నమాధవుని నవీనా రూ.18,001కు, గణేశుని కలశాన్ని భార్గవ్ రూ.17,116కు దక్కించుకున్నారు. అనంతరం లడ్డూలు, కలశం దక్కించుకున్న వారిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం గణనాథుడిని పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగించారు. అనంతరం సూరారం చెరువుకు నిమజ్జనోత్సవం కోసం తరలించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి పాటలు, జయజయధ్వానాల మధ్య స్వామివారికి ఘన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వముఖ మహిళా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గీత, సుధారాణి, శైలజారాణి, స్వరూప, కళావతి, అనిత, లక్ష్మి, మమత, జ్యోతి, శ్రావ్యశ్రీ, నవ్యశ్రీ, సాధన, నవీనా, హాసీతా, శ్రీలక్ష్మి, శైలజ, సబిత, అనూష, సరోజిని, ఉమ, రమ, స్వర్ణ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా యువ టూరిజం క్లబ్ పోటీల బహుమతుల ప్రదానం



**హైదరాబాద్ పెన్ పవర్:** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 'యువ టూరిజం క్లబ్' ఆధ్వర్యంలో 'ప్రపంచ పర్యాటక దినోత్సవం' సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిన్న కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. విద్యార్థులలో సామాజిక బాధ్యత, సంస్కృతి మరియు చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో కాకతీయుల వైభవంపై వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ డిజైనింగ్, లోగో డిజైనింగ్ మరియు హెరిటేజ్ సైట్ పెయింటింగ్ పోటీలను నిర్వహించారు.

?ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ మరియు జిల్లా యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఒ. రాజేందర్ విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

**పోటీల విజేతల వివరాలు:**

వ్యాసరచన ప్రథమ -బహుమతి. ఆమినా కౌసర్, ద్వితీయ బహుమతి. - బి. ప్రీతమ్, తృతీయ బహుమతి. - ఎస్.కె. సోహైల్

వక్తృత్వం ప్రథమ - ఎస్.కె. సోహైల్, ద్వితీయ - ఎస్. పవిత్ర, తృతీయ - ఆసియా కౌసర్

పోస్టర్ డిజైన్ ప్రథమ - వి. షణ్ముఖ సాయి, ద్వితీయ - హితేష్, తృతీయ - ఎస్.కె. నజ్మా

లోగో డిజైన్ ప్రథమ - వి. షణ్ముఖ సాయి, ద్వితీయ - ఎస్.కె. నజ్మా, తృతీయ - బి. వర్షిత శ్రీ

హెరిటేజ్ సైట్ పెయింటింగ్ ప్రథమ - డి. అక్షయ, ద్వితీయ - ఆమినా కౌసర్, తృతీయ - ఎ. హితేష్

ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిపతులు ( హెచ్ ఓ డి .ఎస్), కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నేటి నుంచి పట్టభద్రుల ఓటర్ల నమోదు

-3 పేజీ తరువాయి

నవంబరు 6 వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.

డీఈవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల కార్యాలయాల వద్ద ఫారం-18 పత్రాలను అందుబాటులో ఉంచనున్నారు. పోస్టుద్వారా కూడా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు దరఖాస్తులను పంపించవచ్చు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల సంఘం వెబ్‌సైట్ http://ceotelangana.nic.in లో ఆన్‌లైన్ ద్వారా కూడా ఫారాన్ని సమర్పించవచ్చు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు 2027 మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను ఎన్నికల అధికారులు విడుదల చేశారు.

**ఆన్‌లైన్‌వైపే మొగ్గు..**

రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఎమ్మెల్సీ స్థానాలను ప్రధాన పార్టీలు సవాలుగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే ఓటర్ల నమోదుకు చేపట్టాల్సిన వ్యూహాలపై దృష్టి సారించాయి. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని గ్రామాలవారీగా డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లు పూర్తయినవారిని గుర్తిస్తున్నారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక ల్యాప్‌టాప్‌లతో శిబిరాలను ఏర్పాటుచేసి ఆన్‌లైన్‌లో వారి పేర్లను నమోదుచేసేలా సన్నాహాలు చేస్తున్నారు.

మరోవైపు ఉపాధ్యాయ సంఘాలు కూడా టీచర్లను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదుచేయించే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. చాలామంది పట్టభద్రులు ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు వైపు మొగ్గు చూపనున్నారు.

ఆన్‌లైన్‌లో ఫారం-18 నింపిన తర్వాత ప్రింట్ తీసి స్థానిక ఎన్నికల అధికారులకు ఆ పత్రాలను అందించాల్సి ఉంటుంది. మరోవైపు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారికి ఈఆర్వో, డీఈవో కార్యాలయాల్లో పత్రాలను అందుబాటులో ఉంచుతామని ఎన్నికల నమోదు అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఇంతవరకు ఈ పత్రాలు జిల్లాలకు చేరలేదు. ఈ పత్రాలు ఎన్నికల అధికారుల కార్యాలయాలకు చేరడానికి రెండు, మూడు రోజులు పట్టే అవకాశాలున్నాయి. మరోవైపు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఎన్నికల అధికారులు ఓటర్ల నమోదుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

# రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేద్దాం

**గ్యార మల్లేష్, బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**– అక్టోబర్ 9న.. హలో బహుజన – ఛలో బడంగ్ పేట్**



**ఇబ్రహీంపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేద్దామని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ, పెద్ద అంబర్ పేట్ డివిజన్ లో బహుజన కులాలకు రాజ్యాధికార రుచి చూపించిన మహోన్నతుడు మాన్యులు మాన్యవర్ కాన్షిరాం గారి 20వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9న బడంగ్ పేట్ లో నిర్వహించనున్న "బహుజన రాజ్యాధికార సమర భేరి సభను" విజయవంతం చేయాలని వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఈసీ మెంబర్ చిత్రం కృష్ణ, అసెంబ్లీ ఇంచార్జీ బంగారీగల్ల మహేందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఉపాధ్యక్షులు వద్దిగల్ల బాబు, కుంట్లూర్ డివిజన్ అధ్యక్షులు నల్ల పరమేష్, గట్టు నరసింహా, జోగు స్వామి, ఎర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంత కాదనుకున్నా కవితలో షర్మిల కనిపిస్తారెందుకు?

**హైదరాబాద్ పెన్ పవర్:** సంబంధం లేని కొన్ని అంశాల్లో అనూహ్య సారూప్యతలు కనిపిస్తాయి. ఆ కోవలోకే వస్తారు వైఎస్ షర్మిల.. కల్వకుంట్ల కవిత. ఇద్దరు అధినేతల గారాలపట్టిలు.. అనూహ్యరీతిలో రాజకీయాల్లోకి రావటం.. ఏ సోదరుడితో అయితే అత్యంత ఆప్తురాలిగా ఉన్నారో.. అదే అన్నతో ఆ తర్వాత రోజుల్లో విభేదాలు పొడచూపటం.. సూటిగా విమర్శలు చేయటం.. తమకు అన్యాయం జరిగిందన్న ఆవేదనను వ్యక్తం చేయటం కనిపిస్తుంది. కవిత అడుగుల్ని చూసే ప్రతిఒక్కరికి షర్మిల అప్రయత్నంగా గుర్తుకు వస్తూ ఉంటుంది. అయితే ఒక్క తేడా మాత్రం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.సోదరుడితో విభేదించిన షర్మిల తన రాజకీయాల్ని వేరే రాష్ట్రంలో షురూ చేస్తే.. కవిత మాత్రం సొంత రాష్ట్రంలోనే మొదలుపెట్టారు. షర్మిల తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డితో విభేదించకపోవటం.. కవిత మాత్రం సొంత తండ్రి గీసిన గీతల్ని దాటేసి.. తండ్రి మీద కీలక విమర్శలు చేసేందుకు సైతం వెనుకాడని వైనం కనిపిస్తుంది. మిగిలినవన్నీ దాదాపు ఒక్కలానే కనిపిస్తాయి.

షర్మిల.. కవిత ఇద్దరిలోనూ పోరాడే తత్త్వం.. వాక్ చాతుర్యం కనిపిస్తుంది. కాకుంటే.. రాంగ్ ప్లేస్ లో తన రాజకీయాల్ని మొదలు పెడితే.. కవిత మాత్రం ఆ తప్పు కనిపించదు. తాజాగా కవిత చేసిన రెండు కీలక వ్యాఖ్యల్ని చూసినప్పుడు మరోసారి ఆమెలో షర్మిల కనిపిస్తారు. అందులో మొదటిది.. దానం నాగేందర్ పై కోర్టు నిర్ణయం నేపథ్యంలో ఆర్నెల్ల వ్యవధిలో జరిగే ఉప ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. షర్మిల కూడా అప్పట్లో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

తాజాగా ఒక ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కవిత మాట్లాడుతూ.. వచ్చే ఉగాది నుంచి తాను తెలంగాణ వ్యాప్తంగా బస్సుయాత్ర చేస్తానని స్పష్టం చేశారు.






గతంలో షర్మిల సైతం తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్రను నిర్వహించటం తెలిసిందే. అప్పట్లో ఆమె పాదయాత్రను అడ్డుకోవటానికి ప్రయత్నాలు జరగటం.. చివరకు తన పాదయాత్రకు అనుమతుల్ని హైకోర్టు నుంచి తెచ్చుకోవటం తెలిసిందే. మరి.. కవిత విషయంలో ఆమె చేపట్టాలని భావిస్తున్న బస్సుయాత్రకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో చూడాలి.

తనకంటే ముందు తన మాదిరే రాజకీయాల్ని నిర్వహించిన షర్మిల చేసిన తప్పుల్ని కవిత చేయకుండా ఉండాల్సిన అవసరం ఉంది. అంతోఇంతో సానుకూల అంశం ఏమంటే.. షర్మిల చేసిన రాజకీయంలో ఎలాంటి భావోద్వేగం లేకపోవటం. కానీ.. కవిత విషయంలో అందుకు మినహాయింపు ఉంది. అయితే.. ఒక మహిళ తన తండ్రి.. సోదరుడికి వ్యతిరేకంగా రాజకీయం చేయటం.. దానికి ఎంతటి మద్దతు లభిస్తుందన్నది ప్రశ్న. కవిత తండ్రి సాదాసీదా నాయకుడైతే కాదు కదా? తెలంగాణ పితామహుడిగా ఉన్న ఆయన కూతురుగా.. ప్రజాక్షేత్రంలోకి దిగి.. ఆయన పాలనను..ఆయన ప్రభుత్వ నిర్ణయాల్ని ప్రశ్నించటంపై తెలంగాణ సమాజం స్పందించే వైనంపై బోలెడన్ని సందేహాలు ఉన్నాయి. వాటిని తన నిబద్ధతతో.. కమిట్ మెంట్ తో బద్ధలు కొడితే.. ఆమె మీద పడిన షర్మిల ముద్ర మాట తొలిగిపోతుంది. అప్పటివరకు ఆమె నడకలో షర్మిల ముద్రను చూసే ధోరణి తగ్గుతుంది.

# ఎస్టీయూ ప్రజాస్వామిక గళాన్ని కొనసాగించండి

**80 వసంతాల వైభవోత్సవంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పిలుపు**

**ఉపాధ్యాయుల హక్కులకై పోరాటంలో ఎస్టీయూ పాత్ర ప్రశంసనీయం**



**హైదరాబాద్ పెన్ పవర్:** నిజాం కాలం నాటి అసంబద్ధ విధానాలపై గళమెత్తి, ఆత్మాభిమానం కోసం ఉదయించిన నాటి నుండి అదే స్ఫూర్తితో ఉపాధ్యాయుల హక్కులకై పోరాడుతున్న నిజమైన ప్రజాస్వామికవాదిగా స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) నిలిచిందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కొనియాడారు. ఎస్టీయూ 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వైభవోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాసనమండలికి 10 మంది నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులను పంపి, జాతీయ విద్యా విధానాలు, విద్యా స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించిన ఘనత ఎస్టీయూకే దక్కుతుందని మంత్రి అన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పూర్తి చేశామని, మెగా డీఎస్సీ నిర్వహించడంతో పాటు పాఠశాలల అప్‌గ్రేడేషన్ ప్రక్రియను పూర్తి చేశామని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నాణ్యమైన విద్యనందించేందుకు పబ్లిక్ స్కూళ్లు తెరిచామని, పూర్వ ప్రాథమిక విద్యను అందుబాటులోకి తెచ్చి, విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల హెల్త్ కార్డులలోని లోపాలను సవరిస్తామని, డీఏ, పీఆర్సీ అంశాలపై వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించి ప్రభుత్వ విద్యను, గ్రామీణ విద్యార్థులను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

**సమాజ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం: కూనంనేని**

సీపీఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి వల్లే ఈనాడు సమాజం ఈ స్థాయిలో ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి శ్రీధర్ సంపాదకత్వంలో రూపొందించిన ఎస్టీయూ సంఘ చరిత్ర పుస్తకం 'అష్టపది'ని నాయకులు ఆవిష్కరించారు.

**ఉపాధ్యాయ హక్కుల సాధనకు విశ్రమించం: ఎస్టీయూ నాయకులు**

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నేడు ఉపాధ్యాయుల హక్కులు సాధ్యమయ్యాయని, వారి బాటలో నడవడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఇటీవలే రెండు విడతల కరువు భత్యం (డీఏ) బకాయిలను సాధించుకున్నామని, త్వరలోనే పీఆర్సీ పొందే దిశగా పోరాడతామని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఎస్టీయూ గుర్తింపు కోల్పోయినా వెరవకుండా తెగించి పోరాడిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కత్తి నరసింహారెడ్డి, ఆర్థిక కార్యదర్శి సాబేర్ ఆలీ, ఏఐఎస్టీఎఫ్ నాయకులు, వివిధ పత్రికల సంపాదకులు ప్రసాద్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, కృష్ణారెడ్డి, పరమేశలతో పాటు పలు జిల్లాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం

**రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం**





**హైదరాబాద్ పెన్ పవర్ సెప్టెంబర్ 27:** బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు.ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న

సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# గిన్నిస్ రికార్డులతో.. తపాలా బిళ్లతో అరుదైన గుర్తింపు

**డా.జావేద్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుస గౌరవాలు**

**ఇబ్రహీంపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** జయనగర్ కాలనీకి చెందిన డా.జావేద్ విద్య, పరిశోధన, సాంకేతిక విజ్ఞానం, సామాజిక సేవ, రైతు సంక్షేమం, రచనా రంగాల్లో విశేష కృషి చేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఇప్పటికే గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లో భాగస్వామిగా నిలిచిన ఆయనకు తాజాగా మరో గిన్నిస్ ప్రపంచ రికార్డు దక్కడంతో పాటు, రైతు సంక్షేమానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన పేరుతో ప్రత్యేక తపాలా బిళ్ల విడుదల కావడం విశేషంగా నిలిచింది. 1,572 మంది రచయితలతో ప్రపంచ రికార్డు 2026 జూలై 26న తమిళనాడులోని చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో డా.జావేద్ పాల్గొన్నారు. ఒకేసారి అత్యధిక మంది రచయితలు తమ స్వంత పుస్తకాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో మొత్తం 1,572 మంది రచయితలు పాల్గొన్నట్లు గిన్నిస్ ప్రపంచ రికార్డు ధ్రువపత్రంలో పేర్కొన్నారు. ఈ ఘనతకు గుర్తింపుగా చెన్నైలో డా. జావేద్‌కు గిన్నిస్ ప్రపంచ రికార్డు అధికారిక ధ్రువపత్రాన్ని అందజేశారు. ఇంతకుముందు ప్రచురితమైన సుమారు 19.4 అడుగుల ఎత్తు, 1.1 లక్షలకు పైగా పేజీలతో కూడిన భారీ పుస్తకానికి డా. జావేద్ సంపాదకుడిగా వ్యవహరించారు. ఇంజినీరింగ్, వైద్యం, కళలు, శాస్త్ర విజ్ఞానం తదితర విభిన్న రంగాలకు సంబంధించిన పరిశోధనా అంశాలతో రూపొందిన ఈ భారీ పుస్తకానికి గిన్నిస్ ప్రపంచ రికార్డు గుర్తింపు లభించింది.

**రైతు సేవలకు ప్రత్యేక తపాలా బిళ్ల**

రైతుల సంక్షేమం కోసం డా. జావేద్ అందిస్తున్న సేవలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భూమిబంధన్ సంక్షేమ సంస్థ ద్వారా రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలను గుర్తిస్తూ తమిళనాడు తపాలా శాఖ ద్వారా ఆయన పేరుతో రూ.5 విలువైన ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేశారు. భూమిబంధన్ సంక్షేమ సంస్థ వ్యవస్థాపకుడు, సంచాలకుడిగా డా. జావేద్ ఇప్పటివరకు 40కి పైగా గ్రామాలను సందర్శించి రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. స్వయంచాలక ఎరువుల పంపిణీ యంత్రం, బిందు సేద్యం, పంటలకు వచ్చే వ్యాధులను




ముందుగానే గుర్తించే విధానాల అభివృద్ధిలోనూ ఆయన భాగస్వామ్యమయ్యారు.

**70కి పైగా పరిశోధనా వ్యాసాలు**

విద్య, పరిశోధన రంగాల్లోనూ డా. జావేద్ విశేష కృషి చేశారు. 70కి పైగా అంతర్జాతీయ పరిశోధనా వ్యాసాలను ప్రముఖ పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో ప్రచురించారు. 15కి పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రికలకు సంపాదక మండలి సభ్యుడిగా, సలహా మండలి సభ్యుడిగా, పరిశీలకుడిగా సేవలందిస్తున్నారు. ఆయన పరిశోధనలకు సంబంధించి 12 మేధోసంపత్తి హక్కుల నమోదు పత్రాలు ప్రచురితమయ్యాయి. వాటిలో ఒకటి మంజూరైంది. మరో నాలుగు మేధోసంపత్తి హక్కుల నమోదు పత్రాలు ప్రపంచ మేధోసంపత్తి సంస్థ స్థాయిలో ఎంపికయ్యాయని తెలిపారు. యువ శాస్త్రవేత్త, ఉత్తమ పరిశోధకుడు తదితర విభాగాల్లో 13 అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పురస్కారాలతో పాటు సామాజిక సేవకు జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.

**అంతర్జాతీయ వేదికలపై ప్రసంగాలు**

భారత్‌తో పాటు మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, దుబాయ్, నేపాల్ తదితర దేశాల్లో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 15కి పైగా ప్రధాన ప్రసంగాలు, పరిశోధనా ప్రదర్శనలు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రాజెక్టుల సమన్వయకర్తగా వందలాది విద్యార్థుల ప్రాజెక్టులకు డా. జావేద్ మార్గదర్శకత్వం అందిస్తున్నారు. వినూత్న ఆలోచనలను ఉపయోగకరమైన ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంతో పాటు స్వయం ఉపాధి, నూతన వ్యాపార ఆలోచనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. వివిధ సంస్థలతో కలిసి అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. డా. జావేద్ తల్లిదండ్రులు జయనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయన తండ్రి దివంగత ఎం.డి. గౌస్ ప్రభుత్వ విద్యారంగంలో పీజీహెచ్ఎంగా సేవలందించి పదవీ విరమణ పొందారు. 2026 ఫిబ్రవరిలో ఆయన కన్నుమూశారు. తండ్రి విద్యారంగంలో అందించిన సేవల స్ఫూర్తితో డా. జావేద్ విద్య, పరిశోధన, యువతకు మార్గదర్శకత్వం వంటి రంగాల్లో ముందుకు సాగుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని బ్రిగ్–ఐసీలో ఎలక్ట్రానిక్స్, సమాచార ప్రసార విభాగంలో ఆచార్యుడిగా డా. జావేద్ సేవలందిస్తున్నారు. పొందుపరిచిన వ్యవస్థలు, అత్యంత సూక్ష్మ స్థాయి సమగ్ర విద్యుత్ వలయాలు, డిజిటల్ చిత్ర విశ్లేషణ, వస్తు అంతర్జాలం, కృత్రిమ మేధ, యంత్ర మానవ సాంకేతికత వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ఆయనకు నైపుణ్యం ఉంది. విద్య, పరిశోధన, సాంకేతిక విజ్ఞానంతో పాటు రైతు సంక్షేమం, సామాజిక సేవలకు డా.జావేద్ అందిస్తున్న సేవలకు వరుసగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల జయనగర్ కాలనీ వాసులు, విద్యార్థులు, సహచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతి మీద ధర్మాన సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అమరావతి రాజధాని విషయంలో వైసీపీలో ఇప్పటికీ అదే గందరగోళం చెలరేగుతోందా అన్న చర్చ నడుతోంది. ఇప్పటికి అయిదు నెలల క్రితం భారత పార్లమెంట్ లో అమరావతి రాజధానికి సంబంధించిన బిల్లుని ప్రవేశపెట్టారు. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి మాత్రమే అని అక్కడ ఆమోదించి చట్టబద్ధత కల్పించారు. అయితే వైసీపీ మాత్రం అమరావతి విషయంలో ఇంకా తన ఆలోచనలు వేరే విధంగా ఉన్నాయని చెబుతోంది. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు ధర్మాన ప్రసాదరావు ఒక టీవీ డిబేట్ లో అమరావతి మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అమరావతిని వ్యతిరేకించడం లేదు అంటూనే ఆయన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.

**కేంద్రీకృత విధానాలు :**

అమరావతి రాజధాని పేరుతో కేంద్రీకృత విధానాలకు మాత్రమే తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ధర్మాన స్పష్టం చేశారు. ఒక పోరుడిగా వైసీపీ నాయకుడిగా తాను ఎప్పటికీ ఇదే మాటకు కట్టుబడి ఉంటాను అని ఆయన పేర్కొన్నారు. మొత్తం మూడు బడ్జెట్ లను ఇప్పటికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెడితే ఆ సొమ్ము అంతా అమరావతికే పెట్టారని ఆయన ఆక్షేపించారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పూచీ కత్తుతో యాభై వేల కోట్ల రూపాయలను తెచ్చి ఖర్చు చేస్తున్నారు అని అన్నారు. ఇవన్నీ ప్రజలు తీర్చాల్సినవే అని ఆయన చెప్పారు. ప్రజలు కట్టే పన్నులతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా సంపద పంచాల్సిన అవసరం ఉందని ధర్మాన అన్నారు. రాజ్యాంగం ఇదే చెబుతోంది అని అన్నారు. అందుకే తమ పార్టీ ఈ కేంద్రీకృత విధానాలను పూర్తిగా వ్యతిరేకిస్తోంది అని ఆయన చెప్పారు.

**గొంతు కోస్తున్నారు :**

ఉత్తరాంధ్రాతో పాటు రాయలసీమ ప్రజల గొంతు కోస్తున్నారు అని ధర్మాన మండిపడ్డారు. ఎనభై ఏళ్లు గడచినా అనేక ఉత్తరాంధ్రా జిల్లాల నీటి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన ఏపీకి 23 కేంద్ర సంస్థలను ఇస్తే అందులో ఒక్కటి కూడా శ్రీకాకుళానికి ఎందుకు పెట్టలేదని ఆయన నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో అయిదేళ్ల పాలనలో తాము చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మూలపేటలో నాలుగు వేల కోట్లతో పోర్టుల నిర్మాణం అన్నది వైసీపీ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. ఉద్దానంలో ప్రజలకు వేయి కోట్లు పెట్టి రక్షిత మంచి నీరు పథకం ద్వారా అందించామని చెప్పారు. అలాగే పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తో పాటు గిరిజన ప్రాంతాలలో వర్శిటీతో పాటు ప్రతీ జిల్లాకు మెడికల్ కాలేజిని తీసుకుని వచ్చామని ధర్మాన వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్టు కూడా వైసీపీ హయాంలోనే జరిగింది అని ధర్మాన చెప్పారు. చంద్రబాబు గత రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నా ఉత్తరాంధ్రాకు ఏమి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**మావిగన్ మీద :**

ఇక మావిగన్ విషయంలో కూడా వైసీపీ అధినేత అన్నది వేరు అని ధర్మాన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మొత్తం సంపదను కేవలం కొందరికే పెట్టకుండా మరిన్ని జిల్లాలకు విస్తరించాలని జగన్ ప్రభుత్వానికి సూచించారు అని ఆయన అన్నారు. అంతే తప్ప వైసీపీ కేంద్రీకృత విధానాలకు కట్టుబడి ఉన్నట్లు కానే కాదని ఆయన అన్నారు. ఈ విషయంలో తమ పార్టీ పూర్తిగా అవగాహనతోనే ఉందని ధర్మాన చెప్పడం విశేషం.

**తెలంగాణా ఉద్యమం :**

సంపద అంతా ఒకే చోట పోగేయడం వల్లనే తెలంగాణా ఉద్యమం వచ్చింది అని ధర్మాన వివరించారు. ఈ ఉద్యమం 1969లో తొలిసారి వచ్చినా సక్సెస్ కాలేదని 2000 సంవత్సరంలో మాత్రం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా మొత్తం ప్రజలు పాల్గొనడం వల్లనే విజయవంతం అయింది అన్నారు. తమ ప్రాంతానికే సంపద అంతా ఉండాలన్న మానవ సహజమైన స్వార్ధం కూడా ఉద్యమానికి కారణం అన్నారు. రేపటి రోజున ఇదే తీరున అమరావతిలో కూడా ఉద్యమం రాదని గ్యారంటీ ఏముందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు గత అనుభవాలను పక్కన పెట్టి మరీ అమరావతి పేరుతో కేంద్రృఈకృత విధానాలను అమలు చేస్తున్నారు అని అన్నారు. రాజధానికి మౌలిక సదుపాయాలు ఉండాలి అని అదే సమయంలో అన్ని ప్రాంతాలకు న్యాయం జరగాలని ఆయన అన్నారు. తాను వేర్పాటు వాద వ్యాఖ్యలు చేయడం లేదని ఆయన సమర్ధించుకుంటూనే చంద్రబాబు చర్యల వల్లనే రేపటి రోజున ఆ పరిస్థితి వస్తుందేమో అన్నదే ఆందోళన అని చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ వైసీపీ.. గట్టిగా కెలకుతున్న చిన్నశ్రీను



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నుంచి టీడీపీలో చేరిన విజయనగరం జడ్పీ మాజీ చైర్మన్ చిన్న శ్రీను ఆపరేషన్ వైసీపీ స్టార్ట్ చేశారు. రెండు వారాల కిందట టీడీపీ తీర్థం పుచ్చుకున్న చిన్న శ్రీను ఇప్పుడు వైసీపీలో ఉన్న తన అనుచరులను టీడీపీలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు వేగవంతం చేశారని చెబుతున్నారు. ఆదివారం మాజీ మంత్రి, తన మేనమామ బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో భారీ చేరికల కార్యక్రమం చేపట్టిన చిన్నశ్రీను గట్టి సవాల్ విసిరారని అంటున్నారు. పార్టీలో చేరిన కొత్తలో వైసీపీ నేతలు ఎవరితోనూ మాట్లాడని చిన్నశ్రీను అంతరంగం ఎవరికీ అర్థం కాలేదని, కానీ ఇప్పుడు వరుసగా చేరికలను ప్రోత్సహించేలా ఆయన కదలికలు ఉన్నాయని చెబుతున్నారు.తెలుగుదేశం పార్టీలో సొంత బలం పెంచుకోవడంతోపాటు వచ్చే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా పార్టీకి ఉపయోగపడాలని జడ్పీ మాజీ చైర్మన్ చిన్న శ్రీను అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా తొలి విడతలో తన అనుచరులైన ఆరుగురు జడ్పీటీసీ సభ్యులను టీడీపీలోకి తెచ్చేందుకు చిన్నశ్రీను ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. ఈ ఆరుగురు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారని, త్వరలో మరికొంత మంది కూడా రాజీనామాలు చేయడం ద్వారా భారీ ఎత్తున ఒకేసారి చేరికల సభ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. జిల్లాలో మండలాల వారిగా సంప్రదింపులు జరుపుతున్నారని, అంతా ఒక కొలిక్కి వచ్చిన తర్వాత జిల్లాస్థాయిలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని భావిస్తున్నారని అంటున్నారు.

**సీఎంను రప్పిస్తారా?**

ఇక జిల్లాలో పెద్ద ఎత్తున చేరికల సభ నిర్వహించాలని భావిస్తున్న చిన్న శ్రీను ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించాలని అనుకుంటున్నారని సమాచారం. అయితే సీఎం చంద్రబాబు వరుస కార్యక్రమాలు ఉండటంతో ఆయన వచ్చే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. దీంతో యువనేత లోకేశ్ ఆధ్వర్యంలో చేరికల సభ నిర్వహించాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 20 మండలాల నుంచి నాయకులు ఒకేసారి పసుపు కండువాలు కప్పుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారని అంటున్నారు. దీనివల్ల తనను పార్టీలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభమేంటి అన్నది టీడీపీ పెద్దలకు తెలియాలనేది చిన్నశ్రీను ప్లాన్ గా ఉందని చెబుతున్నారు.

**వైసీపీకి గట్టి దెబ్బ తప్పదా?**

ఇక చిన్నశ్రీను కదలికలు వైసీపీలో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి, తన మేనమామ బొత్స ఇలాకాను పునాదులతో సహ కదిలించేలా చిన్నశ్రీను ప్లాన్ చేస్తున్నారని జరుగుతున్న ప్రచారం ఉత్కంఠ రేపుతోంది. ప్రస్తుతం మెరకముడిదాం మండలంలో దాదాపు అన్ని పంచాయతీల నుంచి వైసీపీ నేతలను టీడీపీలోకి తీసుకురావాలని చిన్నశ్రీను వ్యూహరచన చేసినట్లు చెబుతున్నారు. బొత్సకు ఈ మండలంలో గట్టి పట్టు ఉండగా, చిన్నశ్రీను అక్కడే తన దృష్టి కేంద్రీకరించడంపై ఆసక్తి రేగుతోంది.గతంలో మెరకముడిదాం మండలం నుంచి జడ్పీటీసీగా చిన్న శ్రీను ఏకగ్రీవంగా ఎన్నిక అవడం కూడా ఆయనకు లాభిస్తోందని చెబుతున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని మరో మూడు మండలాల్లో కూడా గుర్తింపు ఉన్న స్థానిక నేతలు చిన్నశ్రీనుతో టచ్ లో ఉన్నట్లు చెబుతున్నారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు చిన్నశ్రీను వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న ప్రచారం వైసీపీలో అంతర్గతంగా వాడివేడి చర్చకు దారితీస్తోంది. చిన్న శ్రీను పార్టీ మారిన కొత్తలో కేడర్ ఆయనతో వెళ్లకుండా వరుసగా సమావేశాలు నిర్వహించిన వైసీపీ నేతలు ఆ తర్వాత పట్టు విడిచినట్లు కనిపిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో చిన్న శ్రీను వ్యూహాలకు పదును పెడుతున్నారని అంటున్నారు. మొత్తానికి వైసీపీని ఖాళీ చేయించాలనే లక్ష్యంతో చిన్న శ్రీను వేస్తున్న రాజకీయ ఎత్తుగడ జిల్లా రాజకీయాలను ఆసక్తికరంగా మార్చేసిందని అంటున్నారు.

# సన్ ఆఫ్ బొత్స...సొంత ఇలాకాలో మెరిసేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర నేతగా ఎదిగిన క్రమంలో ఆయన తరఫున జిల్లా రాజకీయాలను మొత్తం చూసి నమ్మిన బంటుగా ఉన్న వారు చిన్న శ్రీను. దగ్గర బంధుత్వం ఉన్నా కూడా దానికి మించి గురు శిష్య బంధమే ఈ ఇద్దరినీ నడిపించింది అని చెబుతారు. బొత్స వ్యూహాలు ఆయన చాతుర్యం, పట్టూ అన్నీ కూడా అచ్చంగా అభ్యసించి అందుకున్న వారుగా చిన్న శ్రీనుని చెబుతారు. బొత్స ఆలోచనలను అమలులో నూరు శాతం పక్కాగా నెరవేర్చిన క్రెడిట్ కూడా ఆయనదే అని అంటారు. అలాంటి చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలోకి చేరడం బొత్సకు నిజంగా భారీ షాక్ అని చెప్పాలి. చిన్న శ్రీను ఉన్నారన్న నిబ్బరంతో ఆయన అంతే స్థాయి నేతను మరొకరిని తయారు చేసుకోలేకపోయారు. దాంతో ఇపుడు ఆయన రాజకీయానికి అదే పెద్ద లోటుగా మారుతోంది అంటున్నారు.

**చీపురుపల్లిలోనూ :**

బొత్స కుటుంబానికి సొంత ఇలాకా చీపురుపల్లి నియోజకవర్గం. ఇక్కడ ఆయన అయిదు సార్లు పోటీ చేస్తే మూడు సార్లు గెలిచారు. గెలిచిన ప్రతీ సారీ మంత్రిగా ఉన్నారు. ఆయనకు అంతగా ఆదరించిన ఈ నియోజకవర్గం అంతటా బొత్స బంధువులు, సన్నిహితులు అతి పెద్ద అనుచరణ గణం కనిపిస్తారు. విభజన తరువాత బొత్స 2014లో

కాంగ్రెస్ తరపున పోటీ చేసి కూడా 40 వేల పై చిలుకు ఓట్లు సాధించారు అంటే అది ఆయన వ్యక్తిగత బలం అని కూడా చెబుతారు. అయితే ఇదే నియోజకవర్గం మొత్తం మీద పట్టు చిన్న శ్రీనుకు ఉంది. ఆయన బొత్స పరోక్షంలో పూర్తిగా చక్రం తిప్పేవారు. అలా బొత్స కంటే కూడా అందరితో సాన్నిహిత్యం ఆయనకే సొంతం. ఇపుడు ఆ గొలుసు బంధం తెగిపోయింది. గ్యాప్ అయితే పెరిగిపోయింది. అదే బొత్స వర్గీయులలో చింతగా మారింది.

**బొత్స తరపున ఆయన :**

ఈ నేపథ్యంలో బొత్స తరపున ఆయన కుమారుడు డాక్టర్ సందీప్ చీపురుపల్లిలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. ఒక విధంగా ఆయనకు అనధికారికంగా ఈ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు. నిజానికి 2029 ఎన్నికల్లో సందీప్ పోటీ చేస్తారు అన్నది చాలా కాలంగా ఉన్న ప్రచారం. ఎపుడైతే చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలో చేరారో బొత్స కూడా తన వ్యూహం మార్చారు. కుమారుడికి బదులుగా తానే బరిలోకి దిగుతాను అని స్పష్టం చేశారు. తాను ఉంటే కనుక రేపటి రోజున చిన్న శ్రీను పోటీ చేసినా తన వైపే మొత్తం అనుచరులు బంధు గణం నిలుస్తారు అన్నది కూడా ఆయన వ్యూహంగా ఉంది అని అంటున్నారు. ఇక బొత్స మరో మాట చెప్పారు, తాను ప్రజలతో పార్టీ జనాలతో మరింతగా సాన్నిహిత్యం నెరుపుతాను అని. అందుకే ఆయన తన కుమారుడు సందీప్ కే బాధ్యతలు అప్పగించారని అంటున్నారు.

**రాణించగలరా :**

ఇప్పటిదాకా ఈ బాధ్యతలను చిన్న శ్రీను చూశారు. ఇటీవలనే బొత్స కుమార్తె అనూష కూడా చీపురుపల్లి నియోజకవర్గంలో పట్టు సాధించే ప్రయత్నం చేస్తూండగానే ఆమెని భీమిలీ వైసీపీ ఇంచార్జిగా చేశారు. దాంతో ఇపుడు డాక్టర్ సందీప్ మొత్తం పార్టీ కార్యక్రమాలను చూడాల్సి ఉంటుందని అంటున్నారు. ఒక వైపు తండ్రి అండ ఉన్నా సలహా సూచనలు ఆయనవి అయినా కూడా రాజకీయాలు చేయడం

అంత ఆషామాషీ వ్యవహారం కాదని అంటున్నారు. పైగా అవతల వైపు చిన్న శ్రీను వ్యూహాలు ఎటూ పదును తేరి ఉంటాయని అంటున్నారు. ఏది ఏమైనా ఈ యువ నేతకు మొదట్లోనే కఠిన పరీక్ష సొంత ఇలాకాలోనే ఎదురవుతోంది అని అంటున్నారు. 2029 లో బొత్స పోటీకి తగిన సంపూర్ణమైన సానుకూల వాతావరణం ఉండేలా చూడాల్సిన బృహత్తర బాధ్యత అయితే సందీప్ మీద ఉందని అంటున్నారు.

# తొలి అడుగులోనే అగ్నిపరీక్ష.. బొత్స కూతురు పాస్ అవుతారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయ వారసుల ఎంట్రీ ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. అందునా ఉద్దండ నేతల ఇళ్ల నుంచి వచ్చే కొత్త గళాలపై అందరి ఫోకస్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ సరిగ్గా అలాంటి ఆసక్తే నెలకొంది. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన వేళ.. ఆమెకు తొలి అడుగులోనే భారీ అగ్నిపరీక్ష ఎదురుకాబోతోంది.ఇటీవల జరిగిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, మండలాల మార్పుల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. కొత్తగా ఏర్పాటైన పరిమిత మండలాల జెడ్పీలో ఎక్కువ భాగం భీమిలి నియోజకవర్గం పరిధిలోనే ఉండటం గమనార్హం. భీమిలి, ఆనందపురం, పద్మనాభం వంటి కీలక మండలాలతో పాటు పెందుర్తి పరిధి కూడా జెడ్పీ పరిధిలోకి రావడంతో.. ఇక్కడ రాజకీయ వ్యూహాలు తలకిందులవుతున్నాయి. బలం ఎక్కడుందో అక్కడే రాజకీయం నడవాల్సి ఉండటంతో, ప్రత్యక్ష యుద్ధానికి అధికార, విపక్షాలు రెడీ అవుతున్నాయి.

**కూటమి వ్యూహాలను ఎదుర్కోవడం సులువేనా?**

భీమిలి ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కూటమికి క్షేత్రస్థాయిలో గట్టి పట్టుంది. ఈ నేపథ్యంలో కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రమే కాకుండా, మూడు జెడ్పీటీసీ స్థానాలు, సుమారు యాభైకి పైగా ఎంపీటీసీ స్థానాలను గెలుచుకోవాల్సిన బాధ్యత అనూషపై ఉంది. జీవీఎంసీలో విలీనం కాగా మిగిలిన ఐదు డివిజన్లలోనూ సత్తా చాటాల్సిన పరిస్థితి. విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి భీమిలి నుంచే బలమైన రాజకీయ పునాది అవసరం. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అంత సులువుగా లేవని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఇక్కడ అనుభవం ఉన్న సీనియర్ నేతలే కూటమి ఉధృతిని తట్టుకోలేక వెనకడుగు వేసిన దాఖలాలున్నాయి.అయితే రాజకీయాల్లో చాణక్యుడిగా పేరున్న బొత్స సత్యనారాయణ తన అనుభవంతో కూతురికి దిశానిర్దేశం చేయగలరు. కానీ ఆయన ఏకకాలంలో తన సొంత ప్రాంతమైన విజయనగరం జిల్లా రాజకీయాలను కూడా బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. ఎటుచూసినా సవాళ్లతో కూడుకున్న ఈ రాజకీయ రణరంగంలో బొత్స అనూష తన తొలి ప్రయత్నంలోనే ఏ మేర రాణిస్తారు? అనుభవజ్ఞులైన ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొని పార్టీకి విజయాన్ని అందిస్తారా? లేదా? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బీజేపీ టికెట్‌తో పోటీ చేయి.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మరో సంచలన ఆరోపణ..



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై.. ముఖ్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియతో పాటు ఎన్నికల నిర్వహణపై ప్రతిపక్షాల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్న తరుణంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ చుట్టూ తీవ్ర వివాదం ముసురుకుంది. ఆయన సివిల్ సర్వీస్‌లో ఉన్న సమయంలోనే ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని.. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయాల్సిందిగా తనను కోరారని కేరళ మాజీ చీఫ్ సెక్రటరీ జిజి థామ్సన్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతున్నాయి.జిజి థామ్సన్ వెల్లడించిన కథనం ప్రకారం.. ఈ కీలక సంభాషణ 2016లో ఢిల్లీకి ప్రయాణిస్తున్న ఒక విమానంలో జరిగింది. అప్పట్లో జ్ఞానేశ్ కుమార్ తో పాటు తాను కూడా ప్రభుత్వ సర్వీసులోనే ఉన్నామని ఆయన తెలిపారు. సంభాషణ సందర్భంగా పదవీ విరమణ తర్వాత తన భవిష్యత్ ప్రణాళికల గురించి జ్ఞానేశ్ కుమార్ అడిగి తెలుసుకున్నారని.. రాజకీయాల్లోకి రావడం మంచిదని సూచించారని చెప్పారు. ముఖ్యంగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని పథనంతిట్ట నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున బరిలోకి దిగాలని ప్రతిపాదించారని థామ్సన్ ఆరోపించారు. అక్కడ పోటీ చేసి గెలిస్తే ఎంపీగా మాత్రమే కాకుండా.. కేంద్ర మంత్రిగా కూడా ఎదిగే అవకాశాలు ఉంటాయని తనకు ఆశ చూపినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే తనకు రాజకీయాల్లోకి రావడానికి ఎలాంటి ఆసక్తి లేకపోవడంతో ఆ ప్రతిపాదనను అక్కడికక్కడే తిరస్కరించినట్లు తెలిపారు.

ఈ ఆరోపణలు వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ అగ్రనేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక సివిల్ సర్వెంట్‌గా ఉంటూ అధికార పార్టీకి రాజకీయం చేసిన వ్యక్తిని ఇప్పుడు ఎన్నికల నిష్పక్షపాత 'అంపైర్'గా కూర్చోబెట్టారని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇది దేశంలో ప్రజాస్వామ్యాన్ని.. ఎన్నికల ప్రక్రియను భ్రష్టు పట్టించే ప్రత్యక్ష 'మ్యాచ్ ఫిక్సింగ్' అని ఆయన విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా స్పందిస్తూ ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే అనుమానాలు బలపడుతున్నాయని.. ప్రజల అభిప్రాయానికి, వెలువడుతున్న ఫలితాలకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోందని ఆరోపించారు.

ఇప్పటికే ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలు, నిర్ణయాలపై ఇతర కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన కథనాలు విపక్షాలకు ఆయుధంగా మారాయి. గతంలోనే 73 మంది రాజ్యసభ సభ్యులు ఆయనపై 'సాక్ష్యాధారాలతో కూడిన దుష్ప్రవర్తన' కింద తొలగింపు నోటీసు ఇవ్వగా.. ఇప్పుడు ఈ తాజా పరిణామాల నేపథ్యంలో ఆయనను పదవి నుంచి తొలగించేందుకు వీలుగా పార్లమెంటులో ఉమ్మడి ప్రతిపక్షాల తరఫున ఇంపీచ్‌మెంట్ నోటీసును సిద్ధం చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలుపుతున్నాయి.

మరోవైపు అంతర్గత చర్చల్లో అభిప్రాయ భేదాలు నమోదు కావడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని ఎన్నికల సంఘం స్పష్టం చేస్తోంది. థామ్సన్ చేసిన ఆరోపణలు ఇప్పటివరకు కేవలం వ్యక్తిగత వాదనలుగానే ఉన్నాయని.. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక లేదా స్వతంత్ర ఆధారాలు బయటకు రాలేదని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. ఒక రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపై సివిల్ సర్వీస్ కాలం నాటి రాజకీయ బంధాల ఆరోపణలు రావడం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ రూమర్లు.. యూనివర్సిటీలో
# ఎల్.పీయూ విద్యార్థుల విధ్వంసం



పంజాబ్‌లోని ప్రముఖ లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్.పీయూ)లో అర్ధరాత్రి తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించిన ఒక పుకారు విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలను రగిలించింది. ఫలితంగా వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగడంతో క్యాంపస్ పరిసరాలు రణరంగంగా మారాయి.

**సోషల్ మీడియాలో కలకలం.. రూమర్లతో చెలరేగిన ఆగ్రహం**

లేడీస్ హాస్టల్‌లో ఓ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిగిందని.. అనంతరం తీవ్ర మనస్తాపంతో ఆమె ఆత్మహత్య చేసుకుందనే వార్తలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఈ ప్రచారం క్యాంపస్‌లో కార్చిచ్చులా వ్యాపించడంతో అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలనే ఆందోళనతో రాత్రికి రాత్రే సుమారు 2,000 మంది విద్యార్థులు ఒకచోట చేరారు. యూనివర్సిటీ యాజమాన్యం వెంటనే స్పందించి వాస్తవాలను వెల్లడించాలని.. విద్యార్థుల భద్రతపై స్పష్టత ఇవ్వాలని నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**ఉద్రిక్తంగా మారిన నిరసన.. జాతీయ రహదారి దిగ్బంధం**

న్యాయం కావాలంటూ శాంతియుతంగా ప్రారంభమైన విద్యార్థుల నిరసన క్రమంగా అదుపు తప్పింది. ఆందోళనకారుల్లోని కొందరు తీవ్ర ఆగ్రహంతో క్యాంపస్‌లోని ఆస్తులపై రాళ్ల దాడికి పాల్పడటమే కాకుండా కొన్ని చోట్ల నిప్పంటించారు. క్లాస్‌రూమ్‌లను ధ్వంసం చేయడంతో పరిస్థితులు మరింత వేడెక్కాయి. అనంతరం విద్యార్థులు జలంధర్--ఫగ్వారా జాతీయ రహదారిపైకి చేరుకుని రోడ్డు దిగ్బంధం చేపట్టడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

**రంగంలోకి పోలీసులు.. కేసులో ఊహించని మలుపు**

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు వెల్లడించిన వివరాలు ఈ ఘటనలో కీలక మలుపుగా మారాయి. గ్యాంగ్ రేప్ లేదా లైంగిక దాడికి సంబంధించి ఇప్పటివరకు బాధితుల నుంచి గానీ.. ఇతరుల నుంచి గానీ ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న మాట వాస్తవమే అయినప్పటికీ.. ఆ ఘటనకు ఈ గ్యాంగ్ రేప్ ఆరోపణలకు ఎలాంటి సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకు ఆధారాలు లభించలేదని అధికారులు తెలిపారు.

**సోషల్ మీడియా దుష్ప్రచారానికి పరాకాష్ట**

ఒక నిర్ధారణ లేని వార్త సోషల్ మీడియాలో ఏ స్థాయిలో శాంతిభద్రతల సమస్యను సృష్టించగలదో చెప్పడానికి ఈ ఘటన ఒక నిదర్శనంగా నిలిచింది. విద్యార్థులు తమ సహచరి భద్రత పట్ల ఆందోళన చెందడం సహజమే అయినప్పటికీ ఆధారాలు లేని పుకార్లను నమ్మి విధ్వంసానికి దిగడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రస్తుతం పోలీసులు ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. సోషల్ మీడియాలో ఈ పుకారు ఎక్కడి నుంచి ప్రారంభమైంది? విద్యార్థిని ఆత్మహత్యకు అసలు కారణాలు ఏమిటి? అనే కోణంలో విచారణ వేగవంతం చేశారు. పోలీసుల అధికారిక దర్యాప్తు నివేదిక బయటకు వస్తేనే ఈ మొత్తం ఘటనపై పూర్తి స్పష్టత రానుంది.

# వెబ్‌సైట్ల హ్యాకింగ్.. ఏఐ మోడళ్లకు ట్రైనింగ్ ఆపేసిన ఓపెన్ ఏఐ




మనకు పని చేసి పెట్టాల్సిన ఏఐ.. ఇప్పుడు తనంతట తానే పనులు చేస్తే..? వెబ్‌సైట్లలోకి చొరబడే స్థాయికి ఏఐ ఏజెంట్లు వెళ్తే పరిస్థితి ఎలా ఉంటుంది? ఇదే ప్రశ్న ఇప్పుడు టెక్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఏఐ ఏజెంట్ల ప్రవర్తనపై వస్తున్న వరుస నివేదికల నేపథ్యంలో ఓపెన్ ఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఏఐ మోడళ్ల ట్రైనింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

**ఆదేశాలు దాటి అడుగులు..**

ఏఐ ఏజెంట్లను ఒక నిర్దిష్ట పని పూర్తి చేయడానికి రూపొందిస్తారు. అయితే తాజాగా కొన్ని సందర్భాల్లో అవి అప్పగించిన పనిని దాటి అదనపు చర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లు ఓపెన్ ఏఐ వెల్లడించింది. ముఖ్యంగా వెబ్‌సైట్లను యాక్సెస్ చేయడం.. ఊహించని విధంగా వ్యవహరించడం వంటి పరిణామాలు ఏఐ భద్రతపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆస్ట్రేలియా, అమెరికా ప్రభుత్వాలకు సంబంధించిన వెబ్‌సైట్లను ఏఐ ఏజెంట్లు యాక్సెస్ చేసిన ఘటనలు ఈ ఆందోళనలను మరింత పెంచాయి. అయితే ప్రజలకు అందుబాటులో లేని అత్యంత సున్నితమైన సమాచారం లేదా విలువైన రహస్య డేటాను ఏఐ ఏజెంట్లు సేకరించలేదని ఓపెన్ ఏఐ స్పష్టం చేసింది. పబ్లిక్‌గా అందుబాటులో ఉన్న సమాచారాన్నే యాక్సెస్ చేసినట్లు తెలిపింది.

**‘ముందు భద్రత.. తర్వాతే అభివృద్ధి’**

ఏఐ మోడళ్ల సామర్థ్యాలను పెంచడంలో పోటీ పడుతున్న సంస్థలకు ఇప్పుడు మరో పెద్ద సవాలు ఎదురైంది. మోడల్ ఎంత శక్తివంతంగా ఉంటే అంతే స్థాయిలో దాని చర్యలను నియంత్రించే భద్రతా వ్యవస్థలు కూడా ఉండాలనే వాదన బలపడుతోంది. ఈ నేపథ్యంలో అదనపు సెక్యూరిటీ ఫీచర్లు సమర్థంగా పనిచేస్తున్నాయనే నమ్మకం కలిగే వరకు ట్రైనింగ్‌ను తిరిగి ప్రారంభించబోమని ఓపెన్ ఏఐ చెబుతోంది. ఇటీవల ఏఐ మోడళ్లు ఊహించని రీతిలో వ్యవహరించిన ఘటనలను కూడా సంస్థ సమీక్షిస్తోంది.

**మూడు నెలల్లో రెండోసారి..**

ఇది ఓపెన్ ఏఐకి సాధారణ నిర్ణయం కాదు. కేవలం మూడు నెలల వ్యవధిలోనే ఏఐ మోడళ్ల అభివృద్ధి ప్రక్రియను నిలిపివేయడం ఇది రెండోసారి. జులైలో ఏఐ స్టార్టప్ హగ్గింగ్ ఫేస్ ను ను ఏఐ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నట్లు గుర్తించిన నేపథ్యంలోనూ ఓపెన్ ఏఐ కొంతకాలం ట్రైనింగ్‌ను నిలిపివేసింది. ఇప్పుడు మరోసారి ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడంతో భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది.

**ఏఐ కి స్వేచ్ఛ ఎంత వరకు?**

ఏఐ అభివృద్ధి ఇప్పటివరకు “మరింత తెలివైన మోడల్” అనే దిశలో సాగింది. కానీ ఏఐ ఏజెంట్ల రాకతో ప్రశ్న మారుతోంది. “మోడల్ ఎంత తెలివైనది?” కంటే “దానికి ఎంత స్వేచ్ఛ ఇవ్వాలి?” అనేదే కీలకంగా మారుతోంది. ఒక వెబ్‌సైట్‌ను చదవడం, సమాచారాన్ని సేకరించడం వంటి సాధారణ పనుల నుంచి.. ఇతర వ్యవస్థలను యాక్సెస్ చేయడం, నిర్ణయాలు తీసుకోవడం వరకు ఏఐ ఏజెంట్ల సామర్థ్యాలు విస్తరిస్తున్నాయి. అదే సమయంలో వాటి చర్యలను ముందుగానే అంచనా వేయడం కష్టమవుతోంది.

**చట్టసభల ఒత్తిడి**

ఏఐ ఏజెంట్లు స్వతంత్రంగా వ్యవహరించడం, వెబ్‌సైట్లను హ్యాక్ చేయడం, గోప్యత గల సమాచారాన్ని బహిర్గతం చేసే అవకాశం వంటి అంశాలపై అమెరికా చట్టసభ సభ్యులు ఇప్పటికే ఏఐ కంపెనీలపై భద్రతా చర్యలు పెంచాలని ఒత్తిడి తెస్తున్నారు. ఓపెన్ ఏఐ ప్రత్యర్థి ఆంథ్రోపిక్ కు చెందిన నిపుణులు సైతం ఏఐ అభివృద్ధికి అవసరమైన నియంత్రణలు, భద్రతా ప్రమాణాలపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

**అసలు సమస్య ఇప్పుడు ఇదే..**

ఏఐని మరింత శక్తివంతంగా తయారు చేయడం సాంకేతికంగా సాధ్యమవుతోంది. కానీ ఆ శక్తిని ఎక్కడ ఆపాలి? ఏ పని చేయడానికి అనుమతించాలి? ఏ పనిని పూర్తిగా నిషేధించాలి? అనే ప్రశ్నలకు సమాధానాలు ఇంకా పూర్తిగా సిద్ధంగా లేవు. అందుకే ఓపెన్ ఏఐ తాజా నిర్ణయం కేవలం ట్రైనింగ్ నిలిపివేతగా చూడాల్సిన విషయం కాదు. ఏఐ అభివృద్ధిలో “వేగం కంటే భద్రత” అనే కొత్త దశ మొదలైందనడానికి ఇది సంకేతంగా కనిపిస్తోంది.రేపటి ఏఐ మరింత తెలివిగా ఉండొచ్చు. కానీ అది ఎంత తెలివిగా ఉన్నా.. మన ఆదేశాల పరిధిలోనే పనిచేసేలా చేయగలమా? అనేదే అసలు పరీక్ష.

# 28 ఏళ్లలో సెర్చ్ ఇంజిన్ నుంచి ప్రపంచాన్ని నడిపించే టెక్ సామ్రాజ్యంగా గూగుల్ ఎలా...




ఉదయం కన్ను విప్పగానే నోటిఫికేషన్లు చూసే గూగుల్ సర్వీసుల నుంచి రాత్రి నిద్రపోయే ముందు రిలాక్స్ అయ్యే యూట్యూబ్ వరకు.. మన డిజిటల్ జీవితంలో ‘గూగుల్’ లేని క్షణాన్ని ఊహించుకోవడం కష్టం. నేడు ఏ చిన్న సందేహం వచ్చినా మనకు గుర్తొచ్చే మొదటి మాట “గూగుల్ చేయ్”. సెప్టెంబర్ 27న 28వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ.. ఒక చిన్న పరిశోధన ప్రాజెక్టుగా మొదలై ప్రపంచ సాంకేతిక రూపురేఖలనే మార్చేసిన ఈ టెక్ దిగ్గజం విజయగాథపై ప్రత్యేక కథనం..

1990ల చివర్లో అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ విద్యార్థులైన ల్యారీ పేజ్, సెర్జీ బ్రిన్ ఒక పరిశోధన ప్రాజెక్టును చేపట్టారు. వెబ్‌పేజీల మధ్య ఉన్న లింకులను విశ్లేషించి ప్రాధాన్యతను ఇచ్చే ఈ సాంకేతికతకు మొదట్లో ‘బ్యాక్ రబ్” అని పేరు పెట్టారు. ఆ తర్వాత 1998 సెప్టెంబర్ 4న గూగుల్ అధికారికంగా కంపెనీగా నమోదైంది. ప్రారంభంలో వేర్వేరు తేదీల్లో వార్షికోత్సవం జరుపుకున్నా 2006 నుంచి సెప్టెంబర్ 27ను అధికారిక పుట్టినరోజుగా పాటిస్తున్నారు.

కాలక్రమంలో గూగుల్ కేవలం ఒక సెర్చ్ ఇంజిన్‌గానే కాకుండా మన దైనందిన జీవితంలో భాగమైన ఒక సమగ్ర డిజిటల్ ఆవరణ వ్యవస్థగా మారింది. జీమెయిల్, గూగుల్ మ్యాప్స్, గూగుల్ డ్రైవ్, గూగుల్ ట్రాన్స్‌లేట్, గూగుల్ ఫోటోస్ వంటి సేవలు కోట్లాది మంది వినియోగదారులకు ఉచితంగా అందుతున్నాయి. వినియోగదారులకు ఇవి ఉచితమే అయినప్పటికీ డిజిటల్ ప్రకటనలు, గూగుల్ క్లౌడ్ సేవల ద్వారా దీని మాతృ సంస్థ ‘ఆల్ఫాబెట్’ బిలియన్ డాలర్ల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది.

గూగుల్ దిగ్గజ ప్రయాణంలో భారతీయులకు ప్రత్యేకంగా గుర్తుండిపోయే పేరు సుందర్ పిచాయ్. 2004లో ప్రొడక్ట్ మేనేజర్‌గా చేరిన ఆయన గూగుల్ క్రోమ్ వంటి కీలక ఉత్పత్తులను విజయవంతంగా తీర్చిదిద్దారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదుగుతూ గూగుల్ , ఆల్ఫాబెట్ సీఈవోగా బాధ్యతలు చేపట్టి ప్రపంచ సాంకేతిక పటంలో భారతీయ ప్రతిభను సమున్నత స్థాయిలో నిలిపారు.

గూగుల్ ప్రయాణంలో కొన్ని ఆసక్తికర విశేషాలతో పాటు విఫలమైన ప్రయోగాలు కూడా ఉన్నాయి. కాలిఫోర్నియాలోని గూగుల్ ప్రధాన కార్యాలయం వద్ద గడ్డిని కత్తిరించేందుకు యంత్రాల శబ్దం, పొగ రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా మేకలను నియమించడం అందులో ఒకటి. అలాగే 2013లో గూగుల్ సేవలకు కేవలం కొన్ని నిమిషాల పాటు అంతరాయం కలిగినప్పుడు ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్ దాదాపు 40 శాతం పడిపోవడం ఇంటర్నెట్ వ్యవస్థలో దీని ప్రాధాన్యతను చూపుతుంది. మరోవైపు టెక్నాలజీ ప్రయోగాల్లో ఎప్పుడూ ముందుండే గూగుల్ ఆర్కుట్, గూగుల్ టాక్, గూగుల్ ప్లస్ వంటి కొన్ని సేవలను వినియోగదారుల ఆదరణ తగ్గడంతో మూసివేసింది.

ప్రస్తుతం గూగుల్ ప్రయాణం సెర్చ్ బాక్స్ పరిధిని దాటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దిశగా వేగంగా సాగుతోంది. జెమినీ ఏఐ మోడల్స్ ద్వారా కేవలం సమాచారాన్ని వెతికి ఇవ్వడమే కాకుండా వినియోగదారుల ఆలోచనలకు తగినట్లుగా పనులను పూర్తి చేసే సహాయకుడిగా గూగుల్ మారుతోంది. భవిష్యత్తులో రోబోటిక్స్, డ్రోన్లు, డ్రైవర్ లేని కార్ల సాంకేతికతలతో ఇంటర్నెట్ తదుపరి తరాన్ని ఏలేందుకు గూగుల్ సిద్ధమవుతోంది.

ఒకప్పుడు “సమాచారం ఎక్కడ ఉంది?” అని వెతకడానికి పుట్టిన సెర్చ్ బాక్స్.. నేడు మన భవిష్యత్తును ఆలోచించే స్థాయికి చేరింది. 28 ఏళ్ల ఈ ప్రయాణం కేవలం ఒక కంపెనీ ప్రగతి మాత్రమే కాదు.. మానవ నాగరికత డిజిటల్‌గా మారిన తీరుకు నిలువెత్తు సాక్ష్యం. హ్యాపీ బర్త్‌డే గూగుల్..

# కొత్త ఇంటికి మారారా? ఇమ్మిగ్రెంట్లకు యూఎస్.సీఐఎస్ కీలక హెచ్చరిక.. 10 రోజుల్లో ఇది చేయాల్సిందే..

**హైదరాబాద్ పెన్ పవర్:** సొంత ప్రతిభను నమ్ముకుని.. కన్నోళ్ల కలలను గుండెల్లో నింపుకుని.. వేల మైళ్ల దూరంలోని అమెరికా గడ్డపై అడుగుపెట్టిన ప్రతి ఇమ్మిగ్రెంట్‌కు అక్కడ స్థిరపడటం ఒక నిరంతర పోరాటం. అహోరాత్రులు శ్రమించి అడుగడుగునా నిబంధనలు పాటిస్తూ.. ఒక చిన్న గూటి నుంచి మరో మంచి ఇంటికి మారినప్పుడు కలిగే ఆనందం వర్ణనాతీతం. కానీ ఆ కాసేపటి సంతోషంలో చేసే ఒకే ఒక్క చిన్న నిర్లక్ష్యం.. అమెరికాలో భవిష్యత్తునే ప్రమాదంలో పడేస్తుందని మీకు తెలుసా? అమెరికా పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సేవల సంస్థ (యూఎస్.సీఐఎస్) తాజాగా విదేశీయులకు మరొక అత్యంత కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. అమెరికాలో ఇల్లు మారిన తర్వాత కేవలం సామాన్లు సరిదుద్దుకోవడమే కాదు.. ఇమ్మిగ్రేషన్ రికార్డుల్లో అడ్రస్ మార్చడం కూడా అంతే ప్రధానం.అమెరికాలో నివసిస్తున్న నాన్-యూఎస్ పౌరులు ఎవరైనా సరే.. తమ నివాస చిరునామా మారిన పది రోజుల్లోపు ఆ విషయాన్ని తప్పనిసరిగా యూఎస్.సీఐఎస్ కు తెలియజేయాలి. ముఖ్యంగా గ్రీన్ కార్డ్, వర్క్ పర్మిట్, హెచ్1బీ , స్టేటస్ మార్పు లేదా ఇతర ఇమ్మిగ్రేషన్ ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకుని.. కేసులు పెండింగ్‌లో ఉన్నవారు ఈ విషయంలో క్షణం కూడా ఆలస్యం చేయకూడదు. ఈ పది రోజుల నిబంధనను పక్కన పెడితే యూఎస్.సీఐఎస్ నుంచి వచ్చే అతి ముఖ్యమైన బయోమెట్రిక్ నోటీసులు, అపాయింట్‌మెంట్ లేఖలు, చివరికి ఆశగా ఎదురుచూసే గ్రీన్ కార్డ్ లేదా వర్క్ పర్మిట్ డాక్యుమెంట్లు పాత చిరునామాకే వెళ్లిపోతాయి. ఫలితంగా కేస్ ప్రాసెసింగ్ నిలిచిపోవడం.. అవసరమైన చర్యలకు గడువు ముగిసిపోవడం.. చివరకు ఇమ్మిగ్రేషన్ హోదానే కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.

ఇమ్మిగ్రెంట్లు అత్యధికంగా చేసే పొరపాటు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం ఇవ్వడంతోనే పని పూర్తయిందని అనుకోవడం. ఇంటి మార్పు తర్వాత స్థానిక పోస్టల్ సర్వీస్ (యూఎస్పీఎస్) వద్ద అడ్రస్ చేంజ్ ఇస్తే యూఎస్.సీఐఎస్ రికార్డుల్లో కూడా అది ఆటోమేటిక్‌గా అప్‌డేట్ అవుతుందని భావిస్తుంటారు. కానీ ఇది కేవలం అపోహ మాత్రమేనని యూఎస్.సీఐఎస్ స్పష్టం చేసింది. యూఎస్పీఎస్ లో అడ్రస్ మార్చినంత మాత్రాన ఇమ్మిగ్రేషన్ డేటాబేస్‌లో మారదు. పైగా యూఎస్.సీఐఎస్ పంపించే సున్నితమైన ఇమ్మిగ్రేషన్ మెయిల్స్‌ను ముందుకు ఫార్వర్డ్ చేయకుండా యూఎస్.పీఎస్ వెనక్కి పంపే అవకాశాలే ఎక్కువ. కాబట్టి యూఎస్.పీఎస్ తో పాటు యూఎస్.సీఐఎస్ వద్ద కూడా ప్రత్యేకంగా అడ్రస్ అప్‌డేట్ చేయడం అత్యంత ఆవశ్యకం.సాంకేతికత పెరిగిన ఈ రోజుల్లో అడ్రస్ అప్‌డేట్ చేయడం చాలా సులభం. మీ యూఎస్.సీఐఎస్ ఆన్‌లైన్ అకౌంట్‌లో లాగిన్ అయి, “మై అకౌంట్ “ విభాగంలో ఉన్న ఎంటర్ ప్రైజ్ చేంజ్ ఆఫ్ అడ్రస్ (ఈ-సీఓఏ) సర్వీస్‌ను ఉపయోగించుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా అడ్రస్ మార్చడం వల్ల సమాచారం తక్షణమే డిపార్ట్‌మెంట్‌కు చేరుతుంది, పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులకు కొత్త చిరునామా త్వరితగతిన అనుసంధానమవుతుంది, కాగితాలు పంపాల్సిన అవసరం ఉండదు. ముఖ్యమైన నోటీసులు సురక్షితంగా కొత్త ఇంటికే చేరుతాయి. ఇప్పటికే పేపర్ రూపంలో ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులు పంపినవారు కూడా ఆన్‌లైన్ అకౌంట్ క్రియేట్ చేసుకుని అడ్రస్ మార్చుకునే వెసులుబాటు ఉంది.




ఒక వ్యక్తికి సంబంధించి ఒకటి కంటే ఎక్కువ ఇమ్మిగ్రేషన్ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉంటే మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి. అడ్రస్ మార్చే సమయంలో ప్రతి ఒక్క రిసీట్ నంబర్‌ను స్పష్టంగా నమోదు చేయాలి.

ఆన్‌లైన్ విధానం అందుబాటులో లేనివారు ఫామ్ ఏఆర్-11ను మెయిల్ ద్వారా పంపవచ్చు. అయితే పేపర్ ఫారమ్ ద్వారా సమాచారం పంపితే పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులకు అడ్రస్ ఆటోమేటిక్‌గా మారకపోవచ్చని ఏజెన్సీ హెచ్చరిస్తోంది. అందుకే ఈ-సీఓఏ ఆన్‌లైన్ విధానానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వడం సురక్షితం. కాగా ఏ, జీ వీసా హోల్డర్లు, వీసా వీవర్ ప్రోగ్రాం కింద స్వల్పకాలిక పర్యటనకు వచ్చిన సందర్శకులకు మాత్రమే ఈ పది రోజుల నిబంధన నుంచి మినహాయింపు ఉంటుంది.

అమెరికా కలల సాకారంలో ప్రతి అడుగు ఎంతో కీలకమైనది. రాత్రింబవళ్లు పడిన కష్టం, కుటుంబ భవిష్యత్తు కోసం చేసిన త్యాగాలు.. ఒక చిన్న అడ్రస్ అప్‌డేట్ పొరపాటు వల్ల బూడిదలో పోసిన పన్నీరు కాకూడదు. ఇల్లు మారిన తక్షణమే.. క్యాలెండర్‌లో ఆ పది రోజుల గడువును గుర్తుపెట్టుకుని యూఎస్.సీఐఎస్, యూఎస్.పీఎస్ రెండింటిలోనూ చిరునామాను అప్‌డేట్ చేసుకోవడం ద్వారా ఇమ్మిగ్రేషన్ ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగించవచ్చు.

# కోపం వస్తే తలలో నరం చిట్లిపోతుందా? అసలు నిజం ఏంటి?



కోపం వచ్చినప్పుడు తలలో నరం చిట్లిపోతుందని పెద్దలు, చుట్టుపక్కల వారు చెప్పడం మనం తరచూ వింటుంటాం. అయితే వైద్యపరంగా చూస్తే కోపం వచ్చిన ప్రతిసారీ తలలోని నరం చిట్లిపోవడం అనేది నిజం కాదు. కానీ తీవ్రమైన కోపం, ఒత్తిడి సమయంలో శరీరంలో జరిగే కొన్ని మార్పులు మాత్రం ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

మనకు ఒక్కసారిగా కోపం వచ్చినప్పుడు శరీరం వెంటనే అప్రమత్త స్థితిలోకి వెళ్తుంది. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగం పెరగడం, రక్తపోటు పెరగడం వంటి మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ సమయంలో అడ్రినలిన్ వంటి హార్మోన్లు ఎక్కువగా విడుదలవుతాయి. శరీరం ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యే ఈ ప్రతిస్పందనను సాధారణంగా 'ఫైట్ ఆర్ ఫ్లైట్' స్పందనగా చెబుతారు.అయితే మెదడులోని కొన్ని రక్తనాళాలు ముందుగానే బలహీనంగా ఉన్నవారిలో పరిస్థితి కొంత భిన్నంగా ఉండవచ్చు. రక్తనాళం గోడ బలహీనపడటం వల్ల అక్కడ బెలూన్‌లా ఉబ్బిన భాగం ఏర్పడితే దాన్ని 'బ్రెయిన్ అనూరిజం' అంటారు. ఇలాంటి అనూరిజం ఉన్న వ్యక్తిలో ఒక్కసారిగా రక్తపోటు పెరగడం వల్ల రక్తనాళంపై అదనపు ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది.

అరుదైన సందర్భాల్లో ఈ బలహీనమైన రక్తనాళం పగిలితే మెదడు చుట్టూ రక్తస్రావం జరిగే ప్రమాదం ఉంటుంది. దీనిని వైద్యపరంగా సబరాక్నాయిడ్ హెమరేజ్ అని పిలుస్తారు. అయితే కోపం ఒక్కటే దీనికి కారణమని చెప్పలేం. రక్తనాళాల బలహీనత, అధిక రక్తపోటు, ధూమపానం వంటి అనేక అంశాలు కూడా ప్రమాదాన్ని ప్రభావితం చేయవచ్చు.అనూరిజం పగిలినప్పుడు సాధారణ తలనొప్పిలా కాకుండా ఒక్కసారిగా చాలా తీవ్రంగా, భరించలేనంత తలనొప్పి రావచ్చు. దీనితో పాటు వాంతులు, వికారం, మెడ బిగుసుకుపోవడం, కళ్లు తిరగడం లేదా స్పృహ కోల్పోవడం, ఫిట్స్ రావడం, మాట తడబడటం, శరీరంలోని ఒక భాగంలో బలహీనత వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇలాంటి లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి.ఈ ప్రమాదాన్ని పూర్తిగా నివారించడానికి కోపం రాకుండా ఉండటం ఒక్కటే మార్గం కాదు. ముఖ్యంగా హై బీపీ ఉన్నవారు రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకుని నియంత్రణలో ఉంచుకోవాలి. ధూమపానం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం కూడా ముఖ్యం. యోగా, ధ్యానం, వ్యాయామం లేదా మనసుకు ప్రశాంతతనిచ్చే ఇతర కార్యకలాపాలతో ఒత్తిడిని తగ్గించుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది.

కాబట్టి "కోపం వస్తే తలలో నరం చిట్లిపోతుంది" అనేది అక్షరాలా నిజం కాదు. అయితే తీవ్రమైన కోపం, ఒత్తిడి సమయంలో రక్తపోటు ఒక్కసారిగా పెరగడం వల్ల ఇప్పటికే బలహీనంగా ఉన్న రక్తనాళాల విషయంలో ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. అందుకే తరచూ తీవ్రమైన కోపం, ఒత్తిడికి గురయ్యేవారు తమ రక్తపోటు, జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం మంచిది.

# వెల్లుల్లి కారం పచ్చడి.. వర్షాకాలంలో ఇలా తింటే?

వర్షాకాలంలో వాతావరణంలో మార్పుల కారణంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ సమయంలో ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఈ సమయంలో తీసుకునే ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం కూడా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.




మన వంటింట్లో సులభంగా లభించే వెల్లుల్లిలో పలు పోషక విలువలు ఉన్నాయి. వెల్లుల్లిని ఎండుమిర్చి, జీలకర్రతో కలిపి తయారు చేసే కారం పచ్చడి రుచితో పాటు ఆహారంలో ఒక మంచి కలయికగా ఉంటుంది. వేడి అన్నంలో కొద్దిగా నెయ్యి లేదా నూనెతో ఈ పచ్చడిని కలిపి తింటే రుచికరంగా ఉంటుంది. అయితే ఇది జలుబు లేదా గొంతు ఇన్ఫెక్షన్‌ను ఒక్కరోజులో పూర్తిగా నయం చేస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.

**వెల్లుల్లి కారం కోసం కావాల్సిన పదార్థాలు**

ఎండుమిర్చి – 200 గ్రాములు
వెల్లుల్లి – 250 గ్రాములు
జీలకర్ర – 6 టీస్పూన్లు
పసుపు – 2 టీస్పూన్లు
నూనె –6 టేబుల్ స్పూన్లు
ఆవాలు –2 టీస్పూన్లు
కరివేపాకు – 5 రెబ్బలు
ఉప్పు – తగినంత

**తయారు చేసే విధానం**

ముందుగా వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీసి శుభ్రంగా సిద్ధం చేసుకోవాలి. అందులో కొంత భాగాన్ని తాలింపులో ఉపయోగించేందుకు పక్కన పెట్టుకోవాలి. తరువాత స్టవ్‌పై మూకుడు పెట్టి ఎండుమిర్చిని మీడియం మంటపై మాడిపోకుండా వేయించుకోవాలి. మిరపకాయలు మంచి వాసన వచ్చే వరకు వేయించి పక్కన పెట్టాలి.

ఇప్పుడు జీలకర్రను రోట్లో లేదా మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. వెల్లుల్లి రెబ్బలను కూడా మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. మరోవైపు వేయించిన ఎండుమిర్చిని మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. అందులో తగినంత ఉప్పు, పసుపు వేసి కలపాలి.

తర్వాత మిరపకాయ మిశ్రమాన్ని వెల్లుల్లి, జీలకర్ర మిశ్రమంలో వేసి బాగా కలపాలి. అవసరమైతే కొద్దిగా నీరు కాకుండా తగినంత నూనెతో పచ్చడి గట్టితనాన్ని సర్దుకోవచ్చు. చివరగా తాలింపు కోసం కళాయిలో నూనె వేడి చేసి ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, కరివేపాకు వేసి వేయించాలి.

ఈ తాలింపును సిద్ధం చేసిన వెల్లుల్లి కారం పచ్చడిపై పోసి బాగా కలిపితే రుచికరమైన వెల్లుల్లి కారం సిద్ధమవుతుంది. వేడి అన్నం, చపాతీ, జొన్న రొట్టె వంటి వాటితో దీనిని తినవచ్చు.

వెల్లుల్లిలో ఉండే కొన్ని సహజ సమ్మేళనాలకు యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే వెల్లుల్లి పచ్చడిని తినడం వల్ల జలుబు, వైరల్ ఫీవర్ లేదా గొంతు ఇన్ఫెక్షన్ ఖచ్చితంగా రాకుండా ఉంటాయని చెప్పలేం. మితంగా తీసుకుంటూ, సమతుల్య ఆహారం, తగినంత నీరు, మంచి నిద్రతో పాటు పరిశుభ్రత పాటించడం కూడా ముఖ్యమే.అలాగే ఎక్కువ కారం, నూనె వల్ల కొంతమందికి అసిడిటీ, గ్యాస్ లేదా కడుపులో మంట వంటి సమస్యలు రావచ్చు. అందుకే మీ శరీరానికి సరిపోయే మోతాదులోనే ఈ పచ్చడిని తీసుకోవడం మంచిది.

# హైదరాబాద్ బిర్యానీకి అరేబియన్ టచ్..! బర్కాస్ నుంచి బంజారాహిల్స్ దాకా... ఇదే ట్రెండ్..!

బిర్యానీ అంటే హైదరాబాద్ దమ్ బిర్యానీ.. కానీ ఇప్పుడు నగర ఫుడ్ లవర్స్ టేస్ట్ మారుతోంది. దమ్ బిర్యానీకి తోడుగా అరేబియన్ ఫ్లేవర్‌తో మండి బిర్యానీకి ఫుల్ క్రేజ్ ఏర్పడింది. పొగలు కక్కే మాంసం.. సువాసనలు వెదజల్లే బాస్మతీ రైస్.. అరేబియన్ స్టైల్ వంటకం.. వెరైటీ టేస్ట్‌తో హైదరాబాద్ ఫుడ్ లవర్స్‌ను మండీ బిర్యానీ నోరూరిస్తోంది. సంప్రదాయ దమ్ బిర్యానీతోపాటు మండీకి కూడా డిమాండ్ పెరుగుతున్నట్టు తాజా ఫుడ్ సర్వే నివేదికలు చెప్తున్నాయి.



**బర్కాస్ నుంచి బంజారాహిల్స్ దాకా...**

హైదరాబాద్ వాసులకు మండి బిర్యానీ కొత్తేమీ కాదు. నిజాం కాలం నాటి సైనిక స్థావరమైన బర్కాస్‌లోని పాత నగర శివారు ప్రాంతంలో ఈ వంటకం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. హైదరాబాద్ నిజాం సైన్యంలో పనిచేయడానికి యెమెన్ నుంచి సైనికులను తీసుకువచ్చేవారు. వారికోసం మండీ బిర్యానీ వడ్డించేవారు. హైదరాబాద్‌లోని కొత్త ప్రాంతాల్లో నివసించే ప్రజలు తరచుగా మండీ బిర్యానీ తినడానికి బర్కాస్‌కు వెళ్తుంటారు. పట్టణ భోజనప్రియులకు అలవాటైన ఫైన్ – డైనింగ్ సౌకర్యాలు ఏవీ బర్కాస్‌లోని భోజనశాలల్లో ఉండవు. దీంతో సయ్యద్ అతని సోదరులు 'మండీ' రుచిని నగర బిర్యానీ ప్రియులకు అందించేందుకు జూబ్లీహిల్స్‌లో 'మండీ 36' అనే రెస్టారెంట్‌ను ప్రారంభించారు. అప్పటినుంచి బంజారాహిల్స్, గచ్చిబౌలికి తమ శాఖలను విస్తరించారు. మండీ బిర్యానీకి ఆదరణ పెరగడంతో నగరం నలుమూలలా మండీ రెస్టారెంట్లు వెలిశాయి.

హైదరాబాద్‌లోని ప్రధాన మండీ రెస్టారెంట్లలో ఒకటైన 'ఆజెబో' వ్యవస్థాపకుడు మహమ్మద్ అయూబ్ సిటీలో నాలుగు అవుట్‌లెట్లు ప్రారంభించారు. ఈ ఆధునిక మండీ రెస్టారెంట్లలో ఫైన్ డైనింగ్?తోపాటు కార్పెట్ వేసిన నేలలు, దిండ్లతో కూడిన తక్కువ ఎత్తు గల సీటింగ్, సంప్రదాయ అరబిక్ రాగి పళ్లెంలో వడ్డించే ఆహారం ఉంటాయి. అరేబియా మూలాలతో గల్ఫ్ దేశాల్లో ప్రాచుర్యం పొందిన 'మండీ' వంటకం, హైదరాబాద్ నగరవాసుల మనసులను గెలుచుకుంది హైదరాబాద్ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలపై అరబిక్ సంస్కృతి గొప్ప ప్రభావాన్ని చూపింది. నగర వంటకాలు ఎల్లప్పుడూ అరబిక్

**తయారీ ఇలా...**

మండిని తయారుచేయడానికి ముందుగా మసాలాలు కలిపిన రసంలో గొర్రె మాంసాన్ని నెమ్మదిగా ఉడికిస్తారు. మాంసం మెత్తబడిన తర్వాత దానిని పక్కన పెట్టి, అదే రుచికరమైన రసంలో మిరియాలు, దాల్చినచెక్క, జీలకర్ర, ధనియాలు, కుంకుమపువ్వు, యాలకులు వంటి మసాలాలు కలిపి అన్నం వండుతారు. వండిన అన్నం మీద గొర్రె మాంసాన్ని ఉంచుతారు. అయితే సౌదీ అరేబియాలో ఒంటె మాంసం, బీఫ్ కూడా వాడతారు.

ఈ బిర్యానీని ఎండుద్రాక్ష, బాదం, పిస్తా పప్పులతో అలంకరిస్తారు. హైదరాబాదీ బిర్యానీలో సగం ఉడికించిన అన్నం, మ్యారినేట్ చేసిన మటన్‌ను మసాలాలతో కలిపి దమ్ లేదా ఆవిరి మీద వండుతారని వంట పద్ధతిలోని తేడాను చెఫ్ వివరించారు. మండిలో అసలైన రుచినిచ్చేవి గొర్రె మాంసం రసం, ఎండిన నల్ల నిమ్మకాయలు. ఇవి బిర్యానీలో లేని ఒక ప్రత్యేకమైన తీపి–పులుపు రుచిని అందిస్తాయి అని హోమ్ చెఫ్ ఫాతిమా వివరించారు.

**మండీ రెస్టారెంట్లు.. మస్త్ మస్త్ రుచులు**

హైదరాబాద్ సిటీలో ప్రస్తుతం మండీ రెస్టారెంట్లు కూడా విస్తృతంగా వెలిశాయి. మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కాచిగూడ, ఎల్‌బీనగర్ వంటి ప్రాంతాలతోపాటు నగరం నలుమూలలా మండీ స్పెషాలిటీ రెస్టారెంట్లు ఉన్నాయి. ఉదాహరణకు గర్ల్‌ఫ్రెండ్ మండీ, మండీ ఏ 36 అరేబియన్ కిచెన్, ముబారక్ అరేబియన్ మండీ హౌస్‌లు వంటి బెస్ట్ మండి రెస్టారెంట్లు ఉన్నాయి. బంజారాహిల్స్ జహ్రా నగర్‌లోని రోడ్డు నంబరు 10 లోని అరేబియన్ మండీ మంచి టేస్టీ బిర్యానీ వడ్డిస్తున్నారన బిర్యానీ ప్రియులు చెప్తున్నారు. బోడుప్పల్‌లోని టౌన్‌షిప్‌లో ఉన్న మేమే మండీ బిర్యానీ రెస్టారెంట్‌లో 200 రూపాయల నుంచి రూ.400 లతో తినగలిగినంత బిర్యానీని వడ్డిస్తున్నారు. కొత్తపేట గ్రీన్ హిల్స్ కాలనీలోని మండీ కబాబ్ బిర్యానీ హోటల్‌లో మటన్ ఘీ రోస్ట్ బిర్యానీ, అరేబియన్ కబాబ్ వేడివేడిగా అందిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబరు 36 లోని మండీ ఏ 36 అరేబియన్ కిచెన్‌లో చికెన్, మటన్, ఫిష్‌తో బిర్యానీ దొరుకుతుంది. సంజీవరెడ్డినగర్ బీకేగూడలో అరేబియన్ మండీ అండ్ బిర్యానీ హౌస్ భోజనప్రియులతో రద్దీగా ఉంటుంది.

కాచిగూడలోని ముబారక్ అరేబియన్ మండీ హౌస్, తార్నాకలోని బిగ్ ప్లేట్ మండీ, అమీర్ పేటలోని మండీ బిర్యానీ, కుత్బుల్లాపూర్‌లోని హలో స్ట్రేంజర్స్ మండీ బిర్యానీ, ఖైరతాబాద్ మండీ టౌన్, బంజారాహిల్స్‌లోని గర్ల్ ఫ్రెండ్ మండీ, ఉప్పల్ పిస్తాహౌస్ మండీ, ముషీరాబాద్‌లోని అజాన్ బైట్ ఆల్ మండీ, బల్కంపేట బీకేగూడలోని ద మెజిస్టిక్ మండీ బిర్యానీ బిర్యానీ ప్రియులను ఆకట్టుకుంటున్నాయి.

మాస్టర్‌చెఫ్ ఆస్ట్రేలియా మాజీ న్యాయనిర్ణేతలు మాట్ ప్రెస్టన్, జార్జ్ కలోంబారిస్, గ్యారీ మెహిగన్?లు హైదరాబాద్‌లోని 'కిస్ మీ మండీ' అనే మరపురాని పేరుగల ఒక రెస్టారెంట్?లో మండీ బిర్యానీని ఆస్వాదిస్తున్న చిత్రాలు పాకశాస్త్ర ప్రపంచాన్ని ఆకట్టుకున్నాయి.

**తేడా ఏంటంటే..**

దమ్ బిర్యానీకి, మండీ బిర్యానీకి ప్రధాన తేడా వంట విధానంలో ఉంటుంది. హైదరాబాద్ దమ్ బిర్యానీలో మసాలా, మాంసం, బియ్యాన్ని పొరలుగా వేసి మూతపెట్టి 'దమ్'పై వండుతారు. మండీ మాత్రం అరేబియన్, యెమెన్ వంట సంప్రదాయానికి చెందినది. సువాసనతో కూడిన బియ్యంతోపాటు నెమ్మదిగా ఉడికించిన లేదా పొగబెట్టిన మాంసం ప్రత్యేకత మండీ బిర్యానీది. హైదరాబాద్‌లో పలు రకాల బిర్యానీ వెరైటీలు ఫుడ్ లవర్స్?ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

చికెన్, మటన్ దమ్ బిర్యానీ, ఎగ్, వెజ్ బిర్యానీ, కచ్చి గోష్, పక్కీ బిర్యానీ, మండీ, అరబిక్, యెమెన్ స్టైల్ మండీ, చికెన్, మటన్ మండీ, ఫిష్, సీఫుడ్ మండీ, మండీ రైస్, గ్రిల్డ్ చికెన్, మటన్ బిర్యానీ ప్రియులను చవులూరుస్తున్నాయి. చికెన్ బార్బిక్యూ మండీ, చికెన్ ఇరానీ మండీ, నల్లీ ఘోష్ మండీ బిర్యానీ, మండీ థాలీ ప్లేట్ నగర వాసులనే కాకుండా విదేశీ అతిథులను కూడా ఆకట్టుకుంటోంది.

ఇంత క్రేజ్ ఉండడంతో మండీ రెస్టారెంట్లు పలు డిస్కౌంట్లు కూడా ప్రకటిస్తున్నాయి. బర్కాస్?లోని రెస్టారెంట్లలో మండీ బిర్యానీ రుచి మరవలేనని పాతబస్తీకి చెందిన ముహ్మద్ ముజాహిద్ చెప్పారు.

## కడుపులో బిడ్డతో మాట్లాడండి.. వింటాడు.. గుర్తుపెట్టుకుంటాడు..అభిమన్యుడి కథ.. పురాణాలకు సైన్సు జవాబు ఇదే..!



శిశువులు గర్భంలో ఉండగానే వినికిడి శక్తిని కలిగి ఉంటారా.. ఇంట్లో మాట్లాడుకొనే మాటలు వారి చెవుల్లో రింగ్? రింగ్? అంటాయా..పురాణాల్లో చెప్పిన విధంగా అభిమన్యుడు.. తల్లి గర్భంలో పద్మవ్యూహం గురించి తెలుసుకున్నాడా.. గర్భస్థ శిశువులు మాటలు వింటారనే విషయానికి శాస్త్రీయ నిదర్శనాలు ఏమైనా ఉన్నాయా.. పరిశోధనలు ఏమైనా జరిగాయా.. మొదలగు విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. !

మహాభారతంలోని అభిమన్యుని కథ అందరికీ తెలిసినదే. అర్జునుడు తన భార్య సుభద్రకు పద్మవ్యూహం గురించి చెబుతుండగా ఆమె గర్భములోని అభిమన్యుడు విని యుద్ధ తంత్రములను నేర్చుకున్నాడని మహాభారత కథలో ఉందని పండితులు చెబుతున్నారు.

హిరణ్యకశిపుని భార్య లీలావతిని, అతడు ఇంటలేని సమయములో ఇంద్రుడు చెరబట్టడాని ఆ సమయంలో నారదుడు దేవతలకు నచ్చచెప్పి ఆమెను తన ఆశ్రమమునకు తీసుకెళ్లాడు. అచట ఆమెకు నారదుడు నారాయణతత్త్వమును గురించి ఉపదేశించాడు. అప్పుడు ఆమె గర్భములోని ప్రహ్లాదుడు ఆ తత్త్వమును విని గొప్ప విష్ణుభక్తుడైనాడనే విషయం కూడా అందరికి తెలిసిన విషయమే..అయితే ఇలాంటి కథలకు శాస్త్రీయపరంగా అంటే గర్భంలో ఉండగానే శిశువు నిజంగా వినగలదా అనే విషయాలను పరిశీలిస్తే .. 1984 జులై 30 వ తేదీన ఒక ఆంగ్ల పత్రికలో లెర్నింగ్ బిగిన్స్ ఇన్ వూంబ్ (ాముతీఅఱఅ్ర ఎవస్త్రఱఅం ఱఅ ఔశీఎ) అనే వార్త ప్రచురణ జరిగింది. దీని ప్రకారం యూ.ఎస్?.ఏ. లో గర్భస్థ శిశువుల వినికిడి గురించి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ఆ పరిశోధనల ప్రకారం.. శిశువు జన్మించుటకు ముందు వినే సామర్ధ్యము గ్రహించి.. భూమిపై జన్మించిన తరువాత ఆ మాటల ప్రకారం.. జీవనం కొనసాగించే అవకాశం ఉందని శాస్త్రవేత్తల అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ విషయాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలు,జీవశాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాని భారతదేశంలో కొన్నివేల సంవత్సరముల క్రిందట పురాణకాలంలోనే గర్భస్థ శిశువులకు వినికిడి శక్తి ఉంటుందని రుజువైందని ఓ అంతర్జాతీయ విజ్ఞానపత్రిక 'సైన్సు' (ాఎఱవఅషవ) వెల్లడించింది.

మానవ గర్భస్థ శిశువులు తల్లి గర్భములో ఉన్నప్పుడే వినుట ద్వారా కంఠ ధ్వనిని, పదాలను కూడా గుర్తిస్తారని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉత్తర కెరొలినా విశ్వవిద్యాలయమునకు చెందిన మనస్తత్వ శాస్త్రవేత్తలు 'ఆంథోని కాస్పర్', 'విలియం పైపర్'లు అపుడే జన్మించిన పదిమంది శిశువులపై ప్రయోగములు జరిపారని తెలుస్తోంది. ఒక టేపురికార్డరు (ఖుజూవ తీవషశీతీసవతీ)తో సంబంధము కలిపి.. ఒక పాలబుడ్డి మొనను పీల్చుట ద్వారా శిశువులు ఒక పద్ధతిలో తల్లి స్వరమును.. వేరే టేపురికార్డ్?లో వేరొక స్త్రీ స్వరమును వినేలా ఈ ప్రయోగమును చేశారు. ఆ తరువాత శిశువులు జన్మించిన తరువాత పసి పిల్లలు తమ తల్లి గొంతును అధికముగా ఇష్టపడే విధానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. కొన్ని వారముల తరువాత క్రమంగా శిశువులు గర్భంలో ఉన్నప్పుడే తండ్రి గొంతు వినుటకు ఉత్సాహం చూపుతారని గతంలో చేసిన శాస్త్రవేత్తల ప్రయోగాల ద్వారా తెలుస్తుంది. శిశువులు గర్భములో ఉన్న సమయంలో విన్న శబ్దాలు.. మాటల ప్రభావం జననం తరువాత చూపుతాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. తల్లి మానసికస్థితి ప్రభావం ...పుట్టబోయే బిడ్డపై ఎక్కువగా ఉంటుందని వైద్యనిపుణులు నిర్ధారించారు. భయం, కోపం, అభిమానం, ప్రేమ, ఆనందం,

దుఃఖం వీటి వలన శరీరంలో కొన్ని రకాల రసాయనాలు నాభి ద్వారా ప్రవహిస్తాయి. ఆ కెమికల్స్? గర్భంలోని శిశువును ప్రభావితం చేస్తాయి.

గర్భిణి మానసికంగా ఆందోళన పొందినపుడు గర్భములోనున్న శిశువు తంతున్నట్లు అనిపిస్తుంది. అది ఆ రసాయనముల ప్రభావమేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గర్భిణి కడుపుపై అకస్మాత్తుగా, మెరుపువంటి వెలుగు ప్రసరింపజేసినపుడు గర్భములోని శిశువు వెంటనే కళ్లు మూసుకంటారని శాస్త్రవేత్తలు తమ నివేదికలో తెలిపారు.

ఆ స్థితిలో బిడ్డ తన తలను ప్రక్కకు తిప్పినట్లు, బిడ్డలో నరముల ఉద్రిక్తత కూడ పెరిగినట్లు వారు గమనించారు. అందుకే కొంతమంది శిశువులు పుట్టే సమయంలో నరాల సమస్యతో జన్మిస్తారు. గర్భిణి మధురమైన సంగీతము వింటే బిడ్డకు ఉత్సాహము కలిగుతుందని పరిశోధకులు గమనించారు.అందుకే కొంతమంది సంగీత విద్వాంసులు ఎలాంటి ట్రైనింగ్? లేకుండానే చాలాబాగా పాటలు పాడతారు. మరికొంతమంది కొన్ని రాగములను సహజంగానే వయొలిన్ పై వాయిస్తుంటారు. అయితే శాస్త్రవేత్తల పరిశోధనలో అతని తల్లి వయొలిన్ వాయించడంలో గొప్ప నిపుణురాలని తెలిసింది.

అతడు తల్లి గర్భములో నున్నపుడే తల్లి వయొలిన్ వాయించడాన్ని విని తెలుసుకున్నాడని శాస్త్రవేత్తలు నిర్ధారించి ఋజువు చేశారు. తల్లులకు, వారి గర్భములోని శిశువులకు గల రిలేషన్? షిప్? గురించి కెనడాలోని ప్రముఖ మానసిక శాస్త్రవేత్త 'డాక్టర్ థామస్ వెర్నే' 'ది సీక్రెట్ ఆఫ్ ది అన్బోర్న్ ఛైల్డ్' అనే పుస్తకం వ్రాశారు.

## హైదరాబాద్‌లో రాక్ క్లైంబింగ్‌కు పెరుగుతున్న క్రేజ్



జిమ్‌లో వర్కౌట్స్‌తో పాటు ఇప్పుడు హైదరాబాద్ యువత కొత్త ఫిట్‌నెస్ ట్రెండ్ వైపు అడుగులు వేస్తోంది. గోడలు, కొండలు ఎక్కుతూ అడ్వెంచర్‌ను ఆస్వాదించే రాక్ క్లైంబింగ్‌పై నగరంలో ఆసక్తి పెరుగుతోంది. ఫిట్‌నెస్‌తో పాటు ఏకాగ్రత, ధైర్యం, బ్యాలెన్స్ పెంచుకునేందుకు యువత ఈ క్రీడను ఎంచుకుంటోంది.రాక్ క్లైంబింగ్‌లో చేతులు, భుజాలు, వీపు, కాళ్లు, కోర్ కండరాలకు మంచి వ్యాయామం లభిస్తుంది. అదే సమయంలో ప్రతి అడుగును ఆలోచిస్తూ ముందుకు సాగాల్సి ఉండటంతో ఏకాగ్రత, సమస్య పరిష్కార నైపుణ్యాలు కూడా మెరుగుపడతాయని క్లైంబింగ్ శిక్షకులు చెబుతున్నారు.హైదరాబాద్‌లోని ఖాజాగూడ, మౌలాలి, దుర్గం చెరువు, మహేంద్రహిల్స్, ఘర్–ఎ–ముబారక్, సూరారం వంటి ప్రాంతాల్లో క్లైంబింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయి. తెలంగాణలో వరంగల్, అడక్కల్, మర్రిగూడెం, మంచిర్యాల ప్రాంతాల్లోనూ క్లైంబింగ్‌కు అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి.హైదరాబాద్ క్లైంబర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బౌల్డరింగ్, టాప్ రోప్, లీడ్ క్లైంబింగ్, రాపెల్లింగ్ వంటి విభాగాల్లో శిక్షణ ఇస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు వివిధ వయసుల వారు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సాధారణంగా శిక్షణలో వార్మప్, క్లైంబింగ్ ప్రాక్టీస్, కూల్‌డౌన్ వంటి దశలు ఉంటాయి.రాక్ క్లైంబింగ్‌పై మహిళల్లోనూ ఆసక్తి పెరుగుతోంది. యువతులతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలు కూడా క్లైంబింగ్ ఈవెంట్లలో పాల్గొంటున్నారు. నగరంలో ఇండోర్ శిక్షణ కేంద్రాలు అందుబాటులో ఉండటంతో ముందుగా గోడలపై ప్రాక్టీస్ చేసి, తర్వాత ఔట్‌డోర్ రాక్ క్లైంబింగ్‌కు వెళ్తున్నారు.

క్లైంబింగ్‌కు అవసరమైన ప్రత్యేక షూస్, హార్నెస్, రోప్స్ వంటి భద్రతా పరికరాలను ఉపయోగించడం తప్పనిసరి. అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలోనే శిక్షణ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొత్త రూట్‌ను పూర్తి చేయడం, ఎత్తుకు చేరుకోవడం ఇస్తున్న ఉత్సాహంతో హైదరాబాద్‌లో రాక్ క్లైంబింగ్ ఒక కొత్త అడ్వెంచర్ స్పోర్ట్‌గా యువతను ఆకట్టుకుంటోంది.

# సోరియాసిస్‌కు సమర్థమైన వైద్యం



తిరగబెడుతూ వేధించే చర్మ వ్యాధుల్లో సోరియాసిస్ ఒకటి. అయితే శరీర తత్వం, ప్రేరేపించే అంశాలు, మందుల ప్రభావాల ఆధారంగా చికిత్సను ఎంచుకోగలిగితే, ఈ మొండి సమస్యను కూడా పరిష్కరించుకోవచ్చు. ఎలాగో తెలుసుకుందాం!

సోరియాసిసకు ఫలానా కారణమని కచ్చితంగా చెప్పడానికి వీల్లేదు. శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల, రక్షణ వ్యవస్థ శరీరం మీదే దాడి చేసే ఆటో ఇమ్యూన్ డిజార్డర్ ఫలితంగా సోరియాసిస్ తలెత్తవచ్చు. వంశపారంపర్యంగా సంక్రమించవచ్చు. అయితే ప్రధానంగా మానసిక ఆందోళన, ఒత్తిడితో కూడిన జీవితం, కొన్ని రకాల ఆహార పదార్థాల వల్ల సోరియాసిస్ తలెత్తవచ్చని కొన్ని తాజా అధ్యయనాల్లో తేలింది. కొన్ని సందర్భాల్లో చర్మ గాయాలు మానిన తర్వాత, ఆ ప్రదేశంలో సోరియాసిస్ తలెత్తుతూ ఉంటుంది. దీన్ని 'కోబ్నర్ ఫెనామినా' అంటారు. అలాగే కొన్ని రకాల మందులు, స్టిరాయిడ్స్ కూడా సోరియాసిసను ప్రేరేపిస్తాయి.

### ప్రధాన లక్షణాలు ఇవే!

దురద చర్మంపై పగుళ్లు, పొట్టు ఏర్పడడం

పొట్టులా ఏర్పడిన ప్రదేశం చుట్టూరా మంట

గోకినప్పుడు పొట్టు రాలడం రకాలున్నాయి సోరియాసిసలో ఐదు రకాలున్నాయి.

### అవేంటంటే...

ఫ్లేక్ సోరియాసిస్: 80% సోరియాసిసలు ఈ కోవకు చెందినవే! ఈ సమస్య పెద్దల్లో ఎక్కువ.

గుట్టేట్ సోరియాసిస్: పిల్లలు, యుక్తవయస్కుల్లో తలెత్తుతుంది.

ఇన్వర్స్ సోరియాసిస్: స్థూలకాయుల్లో, చర్మపు ముడతల్లో వస్తుంది.

పస్ట్యులార్ సోరియాసిస్: అరుదుగా పెద్దల్లో వస్తుంది.

ఎరిత్రోడెర్మిక్ సోరియాసిస్: 90% చర్మం సోరియాసిసకు గురైనప్పుడు ఎరిత్రోడెర్మిక్ సోరియాసిసగా పరిగణించాలి.

### శాశ్వత చికిత్స లేదు

సోరియాసిస్ చికిత్సతో అదుపులోకొచ్చి, పూర్తిగా నయమైపోయిన భ్రమను కలిగిస్తుంది. కొన్ని నెలలు, సంవత్సరాల పాటు కనుమరుగైపోయే ఈ సమస్య, అకస్మాత్తుగా తిరబెడుతూ ఉంటుంది. కాబట్టి సోరియాసిసకు శాశ్వత చికిత్స లేదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అయితే ఈ వ్యాధిని అదుపులో పెట్టగలిగే సమర్థమైన చికిత్సలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. లక్షణాలు, శరీరంలో సోరియాసిస్ తలెత్తిన ప్రదేశం, మందులకు స్పందించే శరీర తత్వం, సమస్యను ప్రేరేపించే కారకాల ఆధారంగా చికిత్సను ఎంచుకోగలిగితే, ఈ చర్మ సమస్యకు వీలైనంతవరకూ అడ్డుకట్ట వేయవచ్చు. మరీ ముఖ్యంగా హోమియోపతిలో సోరియాసిసకు రెండు రకాల చికిత్సలను అనుసరిస్తారు. చర్మపు దురద ఏ ఏ సందర్భాల్లో తలెత్తుతోంది, ఎప్పుడు పెరుగుతోంది? అనే అంశాల ఆధారంగా అందించే చికిత్స ఒకటైతే, సోరియాసిస్ ప్యాచెసతో పాటు శరీర ఉష్ణోగ్రత, ఆహారపుటలవాట్లు, శరీరం మీద వాతావరణ ప్రభావాలు, మానసిక లక్షణాల ఆధారంగా అందించే చికిత్స రెండవది.

### నివారణ ఇలా...

పొట్ట, ఛాతీ, తల, గోళ్లు, వేళ్ల మధ్య, పిరుదుల మధ్య, తొడల మధ్య మొట్టమొదటిగా సోరియాసిస్ తలెత్తుతుంది. వీటిలో ఏ ఒక్క శరీర భాగంలో సోరియాసిస్ తలెత్తినా, తలలో కూడా తప్పనిసరిగా కనిపిస్తుంది. అయితే ఈ వ్యాధిని నివారించుకునే సమర్థమైన మార్గాలు కొన్ని ఉన్నాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. అలర్జీ కారక ఆహార పదార్థాలకు దూరంగా ఉండడం, సమతులాహారం తీసుకోవడం, శుద్ధి చేసిన పదార్థాలు, పాలు, పాల ఉత్పత్తులు, శీతల పానీయాలకు దూరంగా ఉండడం అవసరం. అలాగే తేలికగా అరిగే ఆహారం తీసుకుంటూ, కంటి నిండా నిద్రపోవాలి. క్రమం తప్పక వ్యాయామం చేయాలి. ఈ నియమాలు పాటించగలిగితే ఉన్న సోరియాసిస్ అదుపులో ఉండడంతో పాటు కొత్తగా సోరియాసిస్ తలెత్తకుండా ఉంటుంది.



# మానసిక ఆరోగ్యం సరిగా లేకపోతే గుండెపోటు వస్తుందా?

మానసిక ఆరోగ్య సమస్యలు కూడా గుండె సమస్యలకు కొత్త ప్రధాన ప్రమాద కారకంగా మారుతున్నాయి. అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, అధిక రక్తపోటు, ధూమపానం వంటివి ఇప్పటికే గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కానీ, నిపుణులు ఇప్పుడు ఒత్తిడి, నిరాశ లేదా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు కూడా గుండెను ప్రభావితం చేస్తాయని అంటున్నారు. డిప్రెషన్, ఆందోళన 50 శాతం గుండె సమస్యలను పెంచుతాయని ఆరోగ్య నిపుణులు షాకింగ్ విషయాలు వెల్లడించారు.

### మానసిక ఒత్తిడి గుండెను ఎలా ప్రభావితం చేస్తుంది?

మనం దీర్ఘకాలిక ఒత్తిడి లేదా ఆందోళనలో ఉన్నప్పుడు, శరీరం కార్టిసాల్, కాటెకోలమైన్‌లు వంటి ఎక్కువ హార్మోన్లు, న్యూరోట్రాన్స్‌మిటర్‌లను (ఉదాహరణకు, అడ్రినలిన్) ఉత్పత్తి చేస్తుంది. ఈ హార్మోన్లు హృదయ స్పందన రేటు, రక్తపోటును పెంచుతాయి.

### గుండెపై ఒత్తిడి ప్రమాదాలు

మానసిక ఒత్తిడి గుండెను నేరుగా ప్రభావితం చేయడమే కాకుండా, దాని ఇతర దుష్ప్రభావాలు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఒక వ్యక్తి ఒత్తిడికి గురైనప్పుడు, వారు తరచుగా ఒకే చోట పడుకున్నట్లు లేదా కూర్చున్నట్లు భావిస్తారు. ఒత్తిడికి గురైన వ్యక్తులు తక్కువ చురుగ్గా ఉంటారు. వ్యాయామంపై కూడా దృష్టి పెట్టరు. ఎక్కువసేపు ఒత్తిడి ఉండటం లేదా శారీరక శ్రమ లేకపోవడం వల్ల గుండె కండరాలపై ఒత్తిడి పెరిగి అవి బలహీనపడతాయి, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.

### అనారోగ్యకరమైన ఆహారం

చాలా మంది ఒత్తిడిలో జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు, స్వీట్లు ఎక్కువగా తింటారు. ఈ ఆహారాలు బరువు పెరగడానికి దారితీయడమే కాకుండా రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తీవ్రతరం చేస్తాయి, ఇది రక్త నాళాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. గుండెను బలహీనపరుస్తుంది.

### నిద్రలేమి

ఒత్తిడి, ఆందోళన నిద్రలేమికి దారితీయవచ్చు. దీని వలన రక్తపోటు పెరుగుతుంది. ఇది నేరుగా గుండెపై ప్రభావం చూపుతుంది. నిద్ర లేకపోవడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

### మందులు తీసుకోకపోవడం

రక్తపోటు లేదా మధుమేహం వంటి సమస్యలకు ఇప్పటికే మందులు తీసుకుంటున్న వారు, ఒత్తిడి కారణంగా మందులు వేసుకోకుండా ఇబ్బంది పడుతుంటారు. తరచుగా వారు మందులు సకాలంలో తీసుకోవడం మర్చిపోతారు. దీనివల్ల వ్యాధి అదుపు తప్పి తీవ్రమైన గుండె సమస్యలకు దారితీస్తుంది.



# వినికిడి లోపిస్తే



వినికిడి పరికరం వాడకాన్ని చిన్నతనంగా భావించి దాని జోలికి వెళ్లని వాళ్లుంటారు. వినికిడి లోపం ఉన్నా ఆ విషయాన్ని ఒప్పుకోడానికి తటపటాయించే వాళ్లుంటారు. 'వినికిడి పూర్తిగా పోయినప్పుడు ఆలోచిద్దాంలే!' అనుకుంటూ హియరింగ్ ఎయిడ్స్ వాడకానికి దూరంగా ఉండిపోయే వాళ్లుంటారు. కానీ వీటిని వాడకపోవడం వల్ల, దాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం క్రమేపీ తగ్గిపోయి, వినికిడిని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందంటున్నారు

వైద్యులు వినికిడి లోపం జీవితంలో ఎప్పుడైనా తలెత్తవచ్చు. పుట్టుకతోనే ఈ లోపం ఉండొచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు, కొన్ని రకాల మందులు, పైబడే వయసు, పెద్ద శబ్దాలకు బహిర్గతమవడం వల్ల కూడా వినికిడి లోపం తలెత్తవచ్చు.

వృద్ధాప్యం: పైబడే వయసులో కంటిచూపు తగ్గినట్టే, 50 ఏళ్లు పైబడిన తర్వాత వినికిడి శక్తి కూడా తగ్గుముఖం పడుతుంది. ఈ సమస్య వంశపారంపర్యంగా కూడా సంక్రమిస్తుంది. అయితే, సాధారణంగా వినికిడి శక్తి తగ్గడం మొదలుపెట్టినప్పుడు పైబడే వయసులో ఇదంతా మామూలే అనుకుంటూ హియరింగ్ ఎయిడ్ వాడకాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. కానీ హియరింగ్ ఎయిడ్ వాడకంతో కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి తీసుకురాలేకపోయినప్పటికీ, వినికిడి పరికరాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం తగ్గకుండా ఉంటుంది. కాబట్టి సమస్యను గుర్తించిన వెంటనే హియరింగ్ ఎయిడ్‌ను వాడుకోవడం మొదలుపెట్టాలి. మరీ ముఖ్యంగా వినికిడి శక్తి లోపించడం వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిని, నలుగురిలో కలవలేక, మానసిక కుంగుబాటుకు లోనై, ఒంటరిగా గదికే పరిమితమైపోతూ ఉంటారు. దాంతో జీవన నాణ్యత కూడా దెబ్బ తింటుంది. కాబట్టి ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకూడదు.

పుట్టుకతోనే: పుట్టుకతోనే సంక్రమించే జన్యుపరమైన వ్యాధుల్లో వినికిడి లోపం కూడా ఒకటి. మేనరికం వివాహాల్లో పుట్టిన పిల్లల్లో ఈ సమస్య సహజం.

వ్యాధులు: మలేరియా, టైఫాయిడ్ లాంటి వైరల్ జ్వరాలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు వినికిడికి సంబంధించిన నాడిని దెబ్బతీస్తాయి.

మందులు: జెంటామైసిన్, అమికాసిన్ లాంటి ఆటోటాక్సిక్ మందులు, కీమోథెరపీ మందులు, మలేరియా మందుల వాడకం వల్ల కూడా లోపలి చెవి దెబ్బతిని వినికిడి శక్తి తగ్గవచ్చు.

### పిల్లల్లో వినికిడి లోపం

మేనరికం వివాహాల వల్ల లేదా ఇతరత్రా జన్యు సమస్యల వల్ల కొందరు పిల్లలు పుట్టుకతోనే వినికిడి సమస్యను వెంట తెచ్చుకుంటారు. ఇలాంటి సందర్భాల్లో పసికందులు శబ్దాలకు స్పందించడం లేదని గ్రహించిన వెంటనే 'బేరా' (బ్రెయిన్ స్టెమ్ ఎవోక్డ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ పరీక్ష చేయించాలి. ఈ పరీక్షతో పసికందుల వినికిడి లోపం ఏ మేరకు ఉందన్నది తెలుస్తుంది. అలాగే పది నెలలు దాటిన పిల్లలు చప్పుళ్లకు స్పందించకపోయినా, ఈ పిల్లలకు మాటలు రాకపోతున్నా వెంటనే అప్రమత్తం కావాలి. ఏడాది లోపున్న పసిపిల్లల్లో వినికిడి శక్తి లోపిస్తే, కోక్లియర్ ఇంప్లాంట్ అమర్చవలసి ఉంటుంది. దీంతో వినికిడి శక్తి పెరిగి పిల్లల ఎదుగుదల ఆరోగ్యకరంగా సాగుతుంది. ఈ ఇంప్లాంట్‌ను అమర్చడం కోసం వైద్యులు పుర్రె లోపల వినికిడి నాడికి ఎలక్ట్రోడ్స్‌ను అనుసంధానించి, కోక్లియాను అమరుస్తారు. చెవి దగ్గర బహిర్గతమయ్యే విడి భాగంలో అవసరాన్ని బట్టి బ్యాటరీలను మార్చుకుంటూ పిల్లలు జీవితకాలం పాటు ఈ వినికిడి పరికరాన్ని వాడుకోవచ్చు.

### ఇది తాత్కాలికమే!

వానాకాలంలో సాధారణ జలుబులతో తాత్కాలిక వినికిడి లోపం తలెత్తవచ్చు. సాధారణంగా ఇది పిల్లల్లో కనిపిస్తూ ఉంటుంది. అలాగే అలర్జీల వల్ల, చలికి బహిర్గతమవడం వల్ల, జలాంతర క్రీడల వల్ల, విమానం నేల మీదకు దిగేటప్పుడు కర్ణభేరి మీద ఒత్తిడి పెరిగి, చెవి పోటు, తాత్కాలిక వినికిడి లోపం తలెత్తవచ్చు. విమానం కిందకు దిగే సమయంలో చెవి పోటు, దిబ్బెడ వేధించే సమస్య ఉన్నవాళ్లు ప్రయాణానికి ముందు ఆవిరి పట్టుకోవాలి. అలాగే విమానం దిగడానికి అరగంట ముందు యాంటీ హిస్టమిన్ మాత్ర వేసుకోవాలి. అలాగే అలర్జీలు, జలుబులకు చికిత్స తీసుకోవాలి. వీటితో తాత్కాలిక వినికిడి లోపం తగ్గిపోతుంది. పబ్‌లు, డిజెల్లోని బిగ్గర శబ్దాలకు బహిర్గతమైన తర్వాత చెవిలో గుయ్యిమనే శబ్దంతో పాట వినికిడి తగ్గితే వెంటనే వైద్యులను కలిసి చెవి ఇంజక్షన్ల తీసుకోవాలి. లేదంటే కోల్పోయిన వినికిడి శక్తి తిరిగొచ్చే వీలుండదు. ఇలా జరగకుండా ఉండాలంటే, బిగ్గర శబ్దాలతో కూడిన ప్రదేశాలను సందర్శించేటప్పుడు, స్పీకర్లకు దూరంగా ఉంటూ, ఇయర్ ప్లగ్స్ వాడుకోవాలి. అలాగే దీపావళి నాడ టపాసులు కాల్చే సమయంలో కూడా ఇయర్ ప్లగ్స్ వాడుకోవాలి. అయితే అప్పటికే చెవి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు టపాసుల శబ్దాలకు ఏమాత్రం బహిర్గతం కాకుండా గదులకే పరిమితం కావాలి.

### అకస్మాత్తుగా వినికిడి కోల్పోతే...

కారణం ఏదైనా అకస్మాత్తుగా వినికిడి శక్తి కోల్పోతే, తిరి వచ్చేస్తుందిలే అని తాత్సారం చేయడం సరికాదు. ఇలాంటి సందర్భాల్లో ఎంత త్వరగా చికిత్స అందించగలిగితే, వినికి శక్తి అంత త్వరగా తిరిగొస్తుంది. ఇలాంటి సందర్భాల్లో వెంటనే వైద్యులను సంప్రతించగలిగితే, చెవిలోకి ఇంజెక్షన్ ఇవ్వడం ద్వారా కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి తెప్పించవచ్చు.

# హై బీపీ సమస్య ఇబ్బంది పెడుతోందా?..

# జస్ట్ ఈ సింపుల్ చిట్కాలు..

ప్రస్తుతం హై బీపీ సమస్య అందరిని ఇబ్బంది పెడుతోంది. వైద్యులు వద్దకు వెళ్లితే.. భారీగా ఫీజు వసూల్ చేస్తున్నారు. దీనితోపాటు అత్యంత ఖరీదైన మందులు రాస్తున్నారు. దీంతో జేబుకు చిల్లు.. అది కూడా గట్టిగా పడుతుంది. అయితే ఇంట్లోనే మనం తినే.. తీసుకునే ఆహారంలో కొద్ది పాటు మార్పులు చేర్పులతో ఈ హై బీపీ సమస్యను దాదాపుగా నియంత్రించువచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అందుకు ఆరు చక్కటి పరిష్కారాలను వారు సోదాహరణగా వివరిస్తున్నారు.



మొదటిది.. కీర దోసకాయ.. బీపీని నియంత్రించడానికి ఇది చాలా బాగా పని చేస్తుంది. కేజీ కీర దోసకాయ ఖరీదు చాలా స్వల్పంగానే ఉంటుందన్న విషయం అందరికి తెలిసిందే. వీటిని రోజు తీసుకోవడం ద్వారా సులభంగా హై బీపీని నియంత్రివచ్చు.

రెండోవది.. రాతి ఉసిరి (ఆమ్లా).. ఇందులో ఎన్నో పోషకాలతోపాటు విటమిన్లు సైతం ఉంటాయి. ఇది సహజ సిద్ధంగా లభిస్తుంది. అంతేకాకుండా దీని వల్ల అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. ఇది శరీరాన్ని పూర్తిగా శుభ్రం చేస్తుంది. అంటే శరీరంలోని విషాన్ని పూర్తిగా తొలగించే శక్తి.. ఈ రాతి ఉసిరికి ఉంది. ఈ రాతి ఉసిరి.. షుగర్, హై బీపీలను తగ్గించడమే కాకుండా బరువు తగ్గడంలో సైతం కీలకంగా వ్యవహరిస్తోంది.

మూడోవది అన్ని కూరగాయలు.. మరి మఖ్యంగా బెల్ పెప్పర్స్ (సిమ్లా మిర్చి). ఇందులో రంగులు ఉంటాయి. అంటే పసుపు, ఎరుపు, పచ్చని క్యాప్సికమ్ మిర్చి లభిస్తుంది ఏ రంగులో ఉన్న ఈ మిర్చి తీసుకున్నా.. బీపీ మాత్రం నియంత్రణలోకి వస్తుంది. అలాగే క్యారెట్ సైతం బీ తగ్గడానికి సహాయపడుతుంది.

నాలుగోది.. ముల్లంగి (ర్యాడిష్) ఇది కొద్దిగా ఘాటుగ ఉంటుంది. అందుకే దీనిని తినడానికి ఎవరూ అంతగ ఇష్టపడరు. కానీ దీనిని కూరగా చేసుకుని తీసుకుంటే మాత్రం చాలా మంచిది.

ఐదోవది.. మజ్జిగ (బటర్ మిల్క్): చాలా పల్చగ చేసుకుని మజ్జిగ తాగాలి. అందులో కొద్దిగా జీలకర్ర పొడితోపాటు సొంపు పొడి వేసుకుని తీసుకుంటే వెంటనే రిలీఫ్ ఉంటుంది. పేగులు సైతం ఆరోగ్యంగా ఉంటాయి.

ఆరోవది.. రాత్రి సమయంలో గ్లాస్ వాటర్ తీసుకోవాలి. టీ స్పూన్ సొంపు, జీలకర్ర, ఒక దాల్చిన చెక్కను నీటిలో వేసి నానబెట్టాలి. ఉదయం అందులో పొదీనా వేయాలి. ఈ మిశ్రమంలో ఆఫ్ టీ స్పూన్ ములగాకు పొడి కూడా వేసి బాగా మరిగించాలి. అనంతరం వడ పోసుకుని. అందులో నిమ్మకాయ పిండుకుని తాగితే.. బీపీ వెంటనే కంట్రోల్ అవుతుంది. ఇది క్రమం తప్పకుండా ప్రతి రోజు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

# విరాట్, గిల్ సెంచరీలు.. విండీస్‌పై భారత్ ఘన విజయం



వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా అదరగొట్టింది. తిరువనంతపురం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ 101 పరుగులతో సెంచరీ సాధించగా.. జాన్ కాంప్‌బెల్ 62, అమిర్ జంగో 58 పరుగులతో రాణించారు. భారత్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. 296 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మంచి ఆరంభం అందించారు. రోహిత్ 32 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ.. గిల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. గిల్, విరాట్ కలిసి విండీస్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. గిల్ 108 బంతుల్లో 110 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ మరింత దూకుడుగా ఆడి 88 బంతుల్లో 139 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో మరో అరుదైన ఘనతను కూడా సాధించాడు. వన్డేల్లో 15 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ మైలురాయిని అందుకున్న ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. భారత్ కేవలం 41.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 300 పరుగులు సాధించింది. విరాట్‌తో పాటు రుతురాజ్ గైక్వాడ్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. గిల్, విరాట్ సెంచరీలతో భారత్ అలవోకగా విజయాన్ని అందుకుంది.

# నేడు ఆఫ్ఘనిస్తాన్‌తో క్వార్టర్ ఫైనల్.. భారత్ మ్యాచ్‌కు భారీ వర్షం ముప్పు!



**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ లోని నిస్సిన్ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడలు 2026 2026)లో గోల్డ్ మెడల్ ను నిలబెట్టుకోవడానికి బరిలోకి దిగుతున్న భారత క్రికెట్ జట్టు కు తొలి మ్యాచ్ కి ముందే వర్షం రూపంలో పెద్ద గండం ఎదురైంది. సోమవారం (సోమవారం, సెప్టెంబర్ 28) కొరోగి స్పోర్ట్స్ పార్క్ లో ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌పై వర్షం ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

**మ్యాచ్ కి వర్షం అడ్డంకి:**

ఉదయం 10 గంటలకి (జపాన్ లోకల్ సమయం, మధ్యాహ్నం 14:00 గంటలకు) ప్రారంభం కావాల్సిన ఈ మ్యాచ్‌కు వాతావరణం సహకరించేలా కనిపించడం లేదు. ప్రముఖ వాతావరణ సంస్థ ఆక్యూవెదర్ నివేదిక ప్రకారం, మ్యాచ్ ప్రారంభ సమయంలో వర్షం కురిసే అవకాశం ఏకంగా 70 శాతంగా ఉంది. అంతేకాకుండా మేఘావృతం 97 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇక సాయంత్రం సమయంలో పరిస్థితి మరింత దిగజారి, వర్షపాతం 100 శాతానికి, మేఘావృతం 99 శాతానికి చేరుకునే ప్రమాదం ఉంది.

**మ్యాచ్ రద్దయితే ఏంటి పరిస్థితి:**

ఒకవేళ వరుణుడి ప్రభావంతో మ్యాచ్ పూర్తిగా రద్దయితే, టోర్నమెంట్ నిబంధనల ప్రకారం మెన్ ఇన్ బ్లూ జట్టుకే పూర్తి లాభం చేకూరనుంది. హయ్యర్ సీడింగ్ కారణంగా భారత జట్టు నేరుగా సెమీఫైనల్స్ లోకి దూసుకెళ్తుంది. ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు జరిగిన 13 టీ20 మ్యాచ్‌లలో భారత్ 12 సార్లు విజయం సాధించగా, ఒకటి రద్దయింది. ఇటీవల జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కూడా భారత్ 3--0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

**పరిస్థితులు ఏవైనా సరే, మేము సిద్ధంగా ఉన్నాం: శ్రేయస్**

వాతావరణం ఎలా ఉన్నప్పటికీ, తాము ఒక ప్రొఫెషనల్స్ బృందం, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు మానసికంగా సిద్ధమయ్యామని భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశారు. మ్యాచ్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ.. అవును, వర్షం పడే అవకాశం ఉంది.. అయితే దానిని మేము ఒక కారణంగా చూపలేం, ఇలాంటి అడ్డంకులు వస్తూనే ఉంటాయి. పరిస్థితి ఏదైనా సరే మేము మానసికంగా సిద్ధంగా ఉన్నాం, రేపటి మ్యాచ్‌లో వీలైనంత త్వరగా పరిస్థితులకు అలవాటు పడతామని పేర్కొన్నాడు.

# ఆసియా గేమ్స్?లో భారత్ సత్తా.. స్క్వాష్‌లో అనాహత్, అభయ్ సింగ్‌లకు సిల్వర్ మెడల్స్!






**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడలలో భారత స్క్వాష్ క్రీడాకారులు అద్భుత పోరాటపటిమ కనబరిచారు. పతకాల పట్టికలో ఇండియా తరఫున స్వర్ణాలు సాధించాలన్న వారి కల చివరి మెట్టుపై చేదిరిపోయింది. మహిళల, పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో బరిలోకి దిగిన యువ సంచలనం అహనాత్ సింగ్, సీనియర్ ప్లేయర్ అభయ్ సింగ్ హోరాహోరీగా పోరాడినప్పటికీ రజత పతకాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**స్వర్ణం కోల్పోయిన అహనాత్ సింగ్:**

మహిళల స్క్వాష్ సింగిల్స్ ఫైనల్‌లో భారత్ తరఫున బరిలోకి దిగిన యువ క్రీడాకారిణి అహనాత్ సింగ్ మలేషియాకు చెందిన స్టార్ ప్లేయర్ శివసంగరి సుబ్రమణియంతో తలపడింది. కేవలం 27 నిమిషాల పాటు కొనసాగిన ఈ పోరులో అహనాత్ 0--3 తేడాతో ఓడిపోయింది. తొలి రెండు గేమ్‌లను 4--11, 4--11 తో కోల్పోయిన అహనాత్.. మూడో గేమ్‌లో కొంత పోటీనిచ్చినప్పటికీ 7--11 తేడాతో వెనుకంజ వేసి సిల్వర్ తోనే సరిపెట్టుకుంది.

**చరిత్ర సృష్టించిన అభయ్ సింగ్:**

పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత నంబర్ వన్ అథ్లెట్ అభయ్ సింగ్ మలేషియాకు చెందిన ప్రపంచ 17వ ర్యాంక్ ప్లేయర్ ఎయిన్ యో చేతిలో 9-11, 5-11, 5-11 తేడాతో పోరాడి ఓడిపోయాడు. ఈ ఓటమితో అభయ్ సిల్వర్ పతకం సాధించినప్పటికీ, 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించే సువర్ణావకాశాన్ని త్రుటిలో కోల్పోయాడు (స్వర్ణం గెలిచిన వారికి ఒలింపిక్స్ బెర్త్ లభిస్తుంది). కానీ, దిగ్గజ క్రీడాకారుడు సౌరవ్ ఘోషల్ తర్వాత ఆసియా క్రీడల సింగిల్స్ ఫైనల్ చేరిన రెండో భారత మెన్స్ ప్లేయర్ గా అభయ్ సింగ్ రికార్డు సృష్టించాడు. అర్జున అవార్డు గ్రహీత అయిన అభయ్.. ఈ ఏడాది అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ పతకాన్ని సాధించడం విశేషం.

**32కి చేరిన భారత్ పతకాల సంఖ్య:**

ఈ రెండు రజత పతకాలతో భారత్ పతకాల పట్టిక మరింత బలపడింది. ప్రస్తుత ఆసియా క్రీడలలో భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య 32కి చేరింది. ఇందులో 4 స్వర్ణాలు, 14 రజతాలు, 14 కాంస్య పతకాలు ఉన్నాయి. పతకాల వేటలో టీమిండియా అథ్లెట్లు అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నారు.



# దిగ్గజాల వల్ల కాలేదు.. రావిపూడితో అవుతుందా?





సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున కలిసి సినిమా చేస్తే ఎలా ఉంటుంది.. ఆ ఆలోచన టాలీవుడ్ లో కొత్తదేమీ కాదు. కొన్నేళ్లుగా ఆ ఇద్దరు స్టార్ హీరోల కాంబోపై చర్చ జరుగుతూనే ఉంది. గతంలో ఏకంగా ఇద్దరు సీనియర్ డైరెక్టర్లు ట్రై చేసినా ఆ కాంబినేషన్ పట్టాలెక్కలేదు. ఇప్పుడు కొంతకాలంగా జరుగుతున్న మల్టీస్టారర్ ప్రచారానికి సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి పేరు యాడ్ కావడంతో మరోసారి ఇంట్రెస్ట్ మొదలైంది. నిజానికి చిరంజీవి, నాగార్జున ఇద్దరూ కొన్నేళ్లుగా టాలీవుడ్ లో టాప్ హీరోలుగా కొనసాగుతున్నారు. పర్సనల్ గా కూడా మంచి ఫ్రెండ్స్. ఒకరి సినిమాలను మరొకరు అభినందించుకోవడం, ఫ్యామిలీ ఈవెంట్స్ లో కలుసుకోవడం చూస్తూనే ఉంటాం. కానీ స్క్రీన్ పై మాత్రం ఇద్దరూ కలిసి కనిపించలేదు. ఆ కోరిక ఎప్పటికైనా తీరుతుందా అని అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు.

యితే ఆ కాంబో కోసం మొదటి ప్రయత్నం దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ టైమ్ లో జరిగింది. చిరంజీవితో అల్లుడా మజాకా, నాగార్జునతో హలో బ్రదర్ వంటి సినిమాలు చేసిన ఈవీవీ.. ఇద్దరినీ కలిపి మల్టీస్టారర్ చేయాలనే ఆలోచన చేశారు. అప్పట్లో ఆ ప్రాజెక్టుపై చర్చలు జరిగినా సినిమా మాత్రం ముందుకు వెళ్లలేదు. ఆ తర్వాత మరోసారి ఆ కాంబినేషన్ కు ట్రై చేశారు దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు. ఈసారి విషయం కాస్త ముందుకెళ్లింది. స్టోరీ రెడీ అయింది. చిరంజీవి, నాగార్జున ఇద్దరూ నటించేందుకు ఓకే చెప్పారు. షూటింగ్ మొదలై కొన్ని కీలక సీన్స్ ను షూట్ చేసినట్లు సమాచారం. అయితే కథ చిరు రోల్ కు పూర్తిగా సరిపోదనే అభిప్రాయంతో రాఘవేంద్రరావే ఆ ప్రాజెక్టును ఆపేశారు. దీంతో మరోసారి చిరు-నాగ్ మల్టీస్టారర్ కలగానే మిగిలింది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత అదే కాంబోపై మళ్లీ ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా చిరంజీవి, నాగార్జునతో రావిపూడి మల్టీస్టారర్ చేయబోతున్నారని సోషల్ మీడియాలో వార్త చక్కర్లు కొడుతున్నాయి. అయితే రావిపూడికి సీనియర్ హీరోలతో పనిచేసిన ఎక్స్పీరియన్స్ ఉంది. వెంకటేష్ తో ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం వంటి సినిమాలు చేశారు. బాలకృష్ణతో భగవంత్ కేసరి మూవీ తెరకెక్కించారు. ఇటీవల చిరంజీవితో మన శంకర వరప్రసాద్ గారు మూవీ చేశారు. అందుకే నాగార్జునతో సినిమా చేయాలనే కోరిక తనకు ఉందని అనిల్ గతంలోనే చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు నాగార్జునతో అనిల్ రావిపూడి చేయబోయే ప్రాజెక్టులో చిరంజీవిని కూడా భాగం చేయాలనే ఆలోచన ఆయనకు ఉందట. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో ఆ మల్టీస్టారర్ తెరకెక్కుతుందని, 2028 సంక్రాంతి రిలీజ్ ను టార్గెట్ చేస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. అయితే ఇప్పటివరకు దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. కాబట్టి ఇది ప్రస్తుతానికి రూమర్ మాత్రమే. కానీ గతంలో ఈవీవీ, రాఘవేంద్రరావు వంటి దిగ్గజ దర్శకులు ప్రయత్నించి పూర్తి చేయలేకపోయిన చిరు- నాగ్ కాంబినేషన్.. ఇప్పుడు అనిల్ రావిపూడి చేతుల్లోకి వస్తుందనే వార్త మాత్రం అభిమానుల్లో ఇంట్రెస్ట్ పెంచుతోంది. నిజంగా ఈసారి ఆ కాంబో పాజిబుల్ అవుతుందా అనేది అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965